పత్రిక తెలుగు

ప్రభాత కిరణం
సత్యానికి వారధి

PRJI REGD NO. TGTEL/26/A4986

5 DOTS NETWORK

మేడ్చల్--మల్కాజిగిరి ఆదివారం 22-11-2026 సంపుటి : 01, సంచిక : 143 పేజీలు : 08 వెల రూ./-4 www.prabhathakiranam.com

Medchal malkajigiri volume:01, issue:143, pages:08 price : Rs./-4 Sunday - 22-11-2026 Circulated to Telangana, published from medchal malkajigiri

జడ్జికి బదులు ఒవైసీకి గౌరవ వందనం

- యూపీ పోలీసుల నిర్వాకంపై విచారణకు ఆదేశం
- యూపీలోని సహారన్‌పూర్‌లో పోలీసుల నుంచి ఒవైసీకి గౌరవ వందనం
- సుప్రీంకోర్టు న్యాయమూర్తికి బదులు పొరపాటున ఎంపీకి సమర్పణ
- సర్క్యూట్ హౌస్‌లో జడ్జి వస్తున్నారని భావించి ఈ పొరపాటు
- ఘటనపై విచారణకు ఆదేశించిన పోలీసు ఉన్నతాధికారులు



ఉత్తరప్రదేశ్‌లోని సహారన్‌పూర్‌లో పోలీసుల నుంచి ఒక అనూహ్య పొరపాటు దొర్లింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తికి సమర్పించాల్సిన గౌరవ వందనాన్ని (గార్డ్ ఆఫ్ హానర్) పొరపాటున ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి అందజేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు - మిగతా 2 లో

ఏఐ సాయంతో ఒకరు సొంత ప్రతిభతో మరొకరు

- ప్రఖ్యాత గణిత చిక్కుముడి వీడినట్లేనా?
- 167 ఏళ్ల క్రితం నాటి రీమాన్ హైపోథీసిస్‌ను పరిష్కరించామంటూ ఇద్దరు గణిత శాస్త్రవేత్తల ప్రకటన
- అంత్రోపిక్ ఏఐ క్లాడ్ సహకారంతో పరిష్కారాన్ని కనుగొన్న లెవెంట్ అల్పోగే
- ఎలాంటి కృత్రిమ మేధ ప్రమేయం లేకుండా పరిశోధన పూర్తి చేసినట్లు స్టాన్‌ఫోర్డ్ పరిశోధకుడు మసుల్లో వెల్లడి - మిగతా 2 లో



ఆర్బీఐ నివేదికను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

- కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి ఆగిపోయిందన్న కేటీఆర్
- తెలంగాణలో గ్రామ పంచాయతీల ఖర్చులు భారీగా తగ్గాయని విమర్శ
- ఆర్బీఐ నివేదిక ప్రకారం పంచాయతీ సగటు వ్యయం రూ.6.24 లక్షలకు పడిపోయిందని వెల్లడి



మోదీ, షా, ఒవైసీది ఒకటే జట్టు

అసదుద్దీన్‌పై తొలిసారి రేవంత్ ఫైర్

- మోదీ, షా, ఒవైసీ కలిసి మత రాజకీయాలు చేస్తున్నారన్న ముఖ్యమంత్రి
- దమ్ముంటే హైదరాబాద్ నుంచి పోటీ చేసి గెలవాలని అమిత్ షాకు సవాల్
- తెలంగాణలో బీజేపీకి బలం లేదన్న రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్‌కు బీఆర్ఎస్సే అసలు ప్రత్యర్థని స్పష్టీకరణ
- లోక్‌సభ స్థానాల పెంపుతో దక్షిణాది ప్రాధాన్యం తగ్గుతుందని ఆందోళన



ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంఐఎం అధినేత

పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు

- రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ స్పందన
- పార్టీలో ప్రజాస్వామ్యం కొంచెం ఎక్కువైందంటూ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్య
- ఎమ్మెల్యేల వ్యాఖ్యలను ఏఐసీసీ నిశితంగా పరిశీలిస్తోందని వెల్లడి



- పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరిక

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి ఇటీవల

శివపార్వతుల చిత్రానికి ఉన్న తాత్విక అంతరార్థంపై విశ్లేషణ



- ఉమామహేశ్వరుల అంతరార్థం అదే రాహుల్, ప్రియాంకలకు హిందూ గురువు హితబోధ
- రాహుల్, ప్రియాంక గాంధీలకు స్వామి పరమాత్మానంద బహిరంగ లేఖ
- పార్వతీదేవి రూపం వెనుక ఉపనిషత్తుల జ్ఞానం దాగి ఉందని వెల్లడి
- శివుడు శక్తిమంతుడైతే, పార్వతీదేవి సృష్టి శక్తని వివరణ
- బీజేపీ, ఆరెస్సెస్‌లను విమర్శిస్తూ రాహుల్ పెట్టిన పోస్ట్‌కు కౌంటర్

శివపార్వతుల చిత్రానికి గల లోతైన తాత్విక అంతరార్థాన్ని అర్థం చేసుకోవాలని - మిగతా 2 లో

సవాళ్లే ఎదుర్కోకుండా నేను బతకలేను

- ఐఐటీ ఖరగ్‌పూర్‌లో పీఎం మోదీ కీలక వ్యాఖ్యలు!
- ఖరగ్‌పూర్ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో మాట్లాడిన నరేంద్ర మోదీ
- సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని నిలబడటాన్ని నేర్చుకోవాలని హితవు
- దేశ ప్రగతిని అడ్డుకునే అతిపెద్ద అవరోధం మనసులోని పరిమితులేనని వ్యాఖ్య
- కొన్నేళ్లుగా భారత్ ఆ అడ్డంకులను అధిగమించి ముందుకు సాగిందని స్పష్టీకరణ



50 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందారని వెల్లడి సవాళ్లను ఎదుర్కోకుండా తాను జీవించలేనని, సంకుచిత భావజాలాన్ని వీడినప్పుడే వ్యక్తులతో పాటు దేశం పురోగమిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా ఐఐటీ ఖరగ్‌పూర్ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో శనివారం ఆయన

మారుతి కంపెనీలో సోనియాకు 50 శాతం వాటా

బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే సంచలన పోస్ట్!



- విదేశీ పౌరురాలైనప్పటికీ మారుతి సంస్థలో 50 శాతం వాటా ఉన్నట్లు వ్యాఖ్య
- 1970లో సోనియా సంస్థ డైరెక్టర్‌గా ఎలా అయ్యారని ప్రశ్న
- హర్యానాలో విదేశీ పౌరురాలికి భూమి ఎలా కేటాయించారంటూ ఎక్స్‌లో పోస్ట్
- ప్రధాని కార్యాలయంలో ప్రైవేట్ కంపెనీ ఆఫీస్ ఎలా తెరిచారని నిలదీత
- సొంత డబ్బు పెట్టకుండానే కంపెనీ ఎలా కట్టారో పుస్తకంలో రాయాలంటూ సెటైర్

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ లక్ష్యంగా బీజేపీ ఎంపీ - మిగతా 2 లో

2027 గోదావరి పుష్కరాల తేదీలు ఇవే

- భారీ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు
- పుష్కరాలకు 10 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వ అంచనా
- మౌలిక వసతుల కోసం రూ.3,723 కోట్ల ప్రతిపాదనలు
- భక్తుల కోసం 4,000 బస్సులు, 1,560 ప్రత్యేక రైళ్లు
- సమాచార సేవలకు 135 భాషల్లో ఆధునిక ఏఐ చాట్‌బాట్



2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు ఈ పుష్కరాలు

రేవంత్ సీఎం కుర్చీకి ఎసరు?



- సొంత పార్టీ ఎమ్మెల్యేలలో రోజురోజుకు పెరుగుతున్న అసమ్మతి స్వరాలు!
- ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్యేలు ఒక్కటైతే రాజకీయ సమీకరణ మారుతుందా?

తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయాలు రోజురోజుకు కొత్త మలుపులు తిరుగుతున్నాయా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచే అసమ్మతి సెగ పెరుగుతోందా? సీఎం మార్పు అంశం కాంగ్రెస్ అంతర్గత వర్గాల్లో మళ్లీ చర్చకు వస్తోందన్న ప్రచారం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్యేలు నల్గొండ - మిగతా 2 లో

శివపార్వతుల చిత్రానికి ఉన్న తాత్విక అంతరార్థంపై విశ్లేషణ

మొదటిపేజీ తరువాయి – సూచిస్తూ హిందూ ధర్మ ఆచార్య సభ ప్రధాన కార్యదర్శి స్వామి పరమాత్మానంద సరస్వతి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు బహిరంగ లేఖ రాశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన శివపార్వతుల చిత్రానికి సంబంధించి ఆయన ఈ వివరణ ఇచ్చారు. పరమశివుడి ఒడిలో పార్వతీదేవి కూర్చున్న సంప్రదాయ చిత్రణ కేవలం ఒక సాధారణ దృశ్యం కాదని, దాని వెనుక ఉపనిషత్తులు, శాస్త్రాలు బోధించిన పరమోన్నత జ్ఞానం దాగి ఉందని పేర్కొన్నారు. తాను చూసిన ఆ చిత్రం ద్వారా రాహుల్ ఏం చెప్పాలనుకున్నారో తనకు తెలియదని, అయితే సనాతన ధర్మంలోని అంతరార్థాన్ని తెలియజేయడానికే ఈ లేఖ రాస్తున్నానని స్వామి పరమాత్మానంద చెప్పారు. నిరాకారమైన, నిర్గుణమైన బ్రహ్మమే సృష్టి, స్థితి, లయకారకమైన శక్తులను మేల్కొలిపినప్పుడు ఈశ్వరుడిగా (శివుడిగా) మారుతుందని వివరించారు. శివుడు శక్తిమంతుడైతే, పార్వతీదేవి సృష్టికి మూలమైన 'శక్తి' లేదా 'మాయ' అని తెలిపారు. శక్తిమంతుడైన శివుడిని విడిచి శక్తికి స్వతంత్ర అస్తిత్వం ఉండదని, ఉమామహేశ్వరుల రూపం లేదా అర్ధనారీశ్వర రూపం ఈ తత్వాన్నే లోకానికి తెలియజేస్తాయని స్పష్టం చేశారు. సనాతన ధర్మంలోని పవిత్ర చిత్రాలను బాహ్య దృష్టితో కాకుండా, అవి బోధించే అంతర్గత సత్యాన్ని గురు-శిష్య పరంపర ద్వారానే గ్రహించగలమని ఆయన హితవు పలికారు. ఇటీవల సోనియా గాంధీ, దివంగత ప్రధాని రాజీవ్ గాంధీల దాంపత్యంపై జరిగిన రాజకీయ చర్చల నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ చిత్రాన్ని పోస్ట్ చేశారు. భయం, కోపం, ద్వేషం ఉన్నవారు ప్రేమను అనుభవించలేరంటూ బీజేపీ, ఆరెస్సెస్‌లను విమర్శిస్తూ ఆయన 'ఎక్స్' వేదికగా ఆ ఫోటోను పంచుకున్నారు. ఈ వివాదాల నేపథ్యంలో స్వామి పరమాత్మానంద రాసిన ఈ తాత్విక లేఖ ప్రస్తుతం ప్రాధాన్యత సంతరించుకుంది.

మారుతి కంపెనీలో సోనియాకు 50 శాతం వాటా



మొదటిపేజీ తరువాయి – నిషికాంత్ దూబే సంచలన ఆరోపణలు చేశారు. విదేశీ పౌరురాలై ఉండి కూడా ఆమెకు ఓ భారతీయ కంపెనీలో భారీగా వాటాలున్నాయని, ఆమె పేరిట భూమి కేటాయింపులు కూడా జరిగాయని పేర్కొన్నారు. శనివారం 'ఎక్స్' వేదికగా "కాంగ్రెస్ చీకటి అధ్యాయం - చాప్టర్ 250" పేరుతో ఆయన ఓ సుదీర్ఘ పోస్ట్ చేశారు. విదేశీ పౌరురాలైనప్పటికీ సోనియా గాంధీ 'మారుతి టెక్నికల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరించారని, ఆ సంస్థలో ఆమెకు 50 శాతం వాటా ఉందని ఆరోపించారు. 1970 నవంబర్ 21న సోనియా గాంధీకి చెందిన 'మారుతి టెక్నికల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్'తో సంజయ్ గాంధీ ఒప్పందం కుదుర్చుకున్నారని దూబే తెలిపారు. మారుతి సంస్థకు అసలైన యజమాని సోనియా గాంధీనే అని వ్యాఖ్యానించారు. మారుతి 1970లో ఏర్పాటవగా, కార్ల తయారీకి సంబంధించిన లేఖ 1968లోనే ప్రభుత్వానికి చేరిందన్నారు. 1969లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ తన కోడలు సోనియా నేతృత్వంలోని కంపెనీ కార్లు తయారు చేసేందుకు కేబినెట్ ఉత్తర్వులు ఇప్పించారా? అని నిలదీశారు. భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక విదేశీయుడు భారతీయ సంస్థలో డైరెక్టర్ కాలేరని, మరి 1970లో సోనియా ఎలా డైరెక్టర్ అయ్యారని ప్రశ్నించారు. అప్పట్లో హర్యానా ప్రభుత్వ నిబంధనల ప్రకారం విదేశీయులకు భూమి కేటాయించే అవకాశం లేనప్పుడు సోనియా పేరిట భూమి ఎలా కేటాయించారని దూబే ప్రశ్నించారు. ప్రధానమంత్రి కార్యాలయంలో ఒక ప్రైవేట్ కంపెనీ కార్యాలయం ఎలా తెరిచారని, ప్రధాని ప్రైవేట్ సెక్రటరీ ధావన్ దానికి డైరెక్టర్ ఎలా అయ్యారని నిలదీశారు. ఎలాంటి సొంత పెట్టుబడి పెట్టకుండానే ఇంత పెద్ద కంపెనీని ఎలా నిర్మించారో సోనియా గాంధీ తన తాజా పుస్తకంలో వివరిస్తే బాగుండేదని ఎద్దేవా చేశారు. ఈ వ్యవహారాలపై 1979 నాటి జస్టిస్ ఏసీ గుప్తా కమిషన్ విచారణ నివేదికను ఉటంకిస్తూ, 1973 నుంచి 1975 మధ్య సంస్థలో సోనియా పాత్ర, ఆమె రాజీనామా వివరాలను కూడా నిషికాంత్ దూబే ప్రస్తావించారు.

సవాళ్లు ఎదుర్కోకుండా నేను బతకలేను

మొదటిపేజీ తరువాయి – ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని నిలబడటాన్ని నేర్చుకోకపోతే అనుకున్న ప్రగతిని ఎప్పటికీ సాధించలేమని యువతకు సూచించారు. దేశ ప్రగతిని అడ్డుకునే అతిపెద్ద అవరోధం మనసులోని పరిమితులేనని, గత కొన్నేళ్లుగా భారత్ ఆ అడ్డంకులను అధిగమించి ఎంతో ముందుకు సాగిందని స్పష్టం చేశారు. ఒకప్పుడు దేశంలో పేదరికాన్ని మార్చలేని శాపంగా భావించే వారని, భారత్ దాని నుంచి ఎప్పటికీ బయటపడలేదన్న అభిప్రాయం ఉండేదని ప్రధాని గుర్తుచేశారు. గతంలో ఎవరూ ఆ సమస్యను పరిష్కరించే సాహసం చేయలేదన్నారు. కానీ తాము అధికారంలోకి వచ్చాక నిరుపేదల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చామని చెప్పారు. ఫలితంగా దేశంలో దాదాపు 50 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చినట్లు ప్రపంచ బ్యాంకు నివేదిక స్వయంగా ధ్రువీకరించిందని తెలిపారు. గత 75 ఏళ్ల కాలంలో భారత్ ఎడ్లబండ్ల స్థాయి నుంచి బుల్లెట్ రైళ్ల దిశగా వేగంగా ఎదిగిందని, ఈ చారిత్రక మార్పులకు ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రత్యక్ష సాక్షిగా నిలిచిందని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలోనూ సరికొత్త మార్పులు తెచ్చామని మోదీ వివరించారు. గతంలో ఇస్రోలోకి ప్రతిభావంతులైన యువత ప్రవేశంపై అనేక ఆంక్షలు ఉండేవని, వాటిని తొలగించి అర్హులైన యువ నిపుణులకు తలుపులు తెరిచామని వెల్లడించారు. అందుకే నేడు భారత అంతరిక్ష విజయాలను ప్రపంచం మొత్తం గుర్తిస్తోందన్నారు. సెమీకండక్టర్ల రంగంలో ఐదు దశాబ్దాల క్రితం అవకాశాన్ని చేజార్చుకున్నప్పటికీ, తాము పట్టుదలతో నాలుగేళ్లలోనే భారీ సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఐఐటీ ఖరగ్‌పూర్ కీలక పాత్ర పోషించనుందని, విద్యార్థులు 'దేశమే ప్రథమం' అనే నినాదంతో సమస్యల పరిష్కారానికి నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

ఏఐ సాయంతో ఒకరు.. సొంత ప్రతిభతో మరొకరు



మొదటిపేజీ తరువాయి – కంప్యూటర్ ఆధారిత ధ్రువీకరణ పరీక్షలను అధిగమించిన అల్పోగే రీమాన్ పరిశోధన పత్రం ప్రతిపాదిత పరిష్కారాలపై కనీసం రెండేళ్ల పాటు క్షేత్రస్థాయిలో జరగనున్న పరిశీలన గణిత శాస్త్రంలో దాదాపు 167 ఏళ్లుగా పరిష్కారం దొరకని అత్యంత ప్రసిద్ధ 'రీమాన్ హైపోథీసిస్' (=అవఖిఅఅ ష్టఎజూశీష్టవంఅం) చిక్కుముడిని విడదీసినట్లు ఇద్దరు గణిత శాస్త్రవేత్తలు వేర్వేరుగా ప్రకటించారు. వీరిలో ఒకరు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో ఈ ఘనత సాధించగా, మరొకరు సొంత ఆలోచనలు, మానవ మేధస్సుతోనే దీనిని నిరూపించామని పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్‌కు చెందిన గణిత నిపుణుడు లెవెంట్ అల్పోగే, క్లాడ్ ఏఐ మోడల్ సాయంతో రీమాన్ సమస్యకు పరిష్కారాన్ని కనుగొన్నట్లు తెలిపారు. దాదాపు 17.4 మిలియన్ లైన్ల 'లీన్' (ప్రూఅం) కోడ్‌తో కూడిన ఆర్కైవ్‌ను ఆయన విడుదల చేశారు. ఈ పరిశోధన ఇప్పటికే కంప్యూటర్ ఆధారిత ధ్రువీకరణ పరీక్షలను విజయవంతంగా అధిగమించింది. మరోవైపు, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ పరిశోధకుడు అలెశాండ్రో మారియా మసుల్లో ఎలాంటి ఏఐ సాంకేతికత ఉపయోగించకుండా జనరలైజ్డ్ రీమాన్ హైపోథీసిస్‌కు పరిష్కారం చూపినట్లు ప్రకటించారు. అయితే, మసుల్లో ప్రూఫ్‌ను పరిశీలించిన పలువురు నిపుణులు కొన్ని సందేహాలు లేవనెత్తారని, వీటిని నివృత్తి చేయాల్సి ఉందని స్టాన్‌ఫోర్డ్ ప్రొఫెసర్ రవి వకీల్ పేర్కొన్నారు. జర్మన్ గణిత శాస్త్రవేత్త బెర్న్‌హార్డ్ రీమాన్ 1859లో ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. కేవలం తమతో మరియు 1తో మాత్రమే భాగించబడే ప్రైమ్ సంబర్లు ((ప్రధాన సంఖ్యలు) వచ్చే విధానాన్ని రీమాన్ జీటా ఫంక్షన్ ద్వారా వివరించడమే దీని ముఖ్య ఉద్దేశం. క్లే మ్యాథమెటిక్స్ ఇన్‌స్టిట్యూట్ పేర్కొన్న ఏడు ప్రధాన గణిత సవాళ్లలో ఇది ఒకటి. అయితే, ఈ పరిశోధనలను శాస్త్రవేత్తలు జర్నల్స్‌లో ప్రచురించిన తర్వాత కనీసం రెండేళ్ల పాటు లోతుగా సమీక్షించనున్నారు. నిపుణులందరి ఆమోదం పొందిన తర్వాతే ఈ పరిష్కారానికి అధికారిక గుర్తింపు లభిస్తుంది.

జడ్జికి బదులు ఒవైసీకి గౌరవ వందనం

మొదటిపేజీ తరువాయి – విచారణకు ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. శనివారం ఉదయం సహారన్‌పూర్‌లోని సర్క్యూట్ హౌస్‌కు సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఒకరు రానున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆయనకు స్వాగతం పలికేందుకు, గౌరవ వందనం సమర్పించేందుకు ఓ పోలీస్ బృందం అక్కడ సిద్ధంగా ఉంది. అయితే, న్యాయమూర్తి చేరుకోవడానికంటే ముందే ఒవైసీ తన కాన్వాయ్‌తో సర్క్యూట్ హౌస్‌కు చేరుకున్నారు. ఒవైసీ వాహనం దిగగానే, అక్కడున్న పోలీసులు ఆయన్ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా భావించి గౌరవ వందనం సమర్పించారు. ఒవైసీ సైతం ఆ వందనాన్ని స్వీకరించి లోపలికి వెళ్లారు. 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆజాద్ సమాజ్ పార్టీ అధినేత చంద్రశేఖర్



ఆజాద్‌తో కలిసి 'సామాజిక్ పరివర్తన్ మోర్చా' కూటమి తరపున

రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఒవైసీ సహారన్‌పూర్‌కు వచ్చారు.ఈ ఘటనపై ఎస్పీ (సిటీ) వ్యోమ్ బిందాల్ స్పందిస్తూ.. "ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిన పని కాదు. సిబ్బంది పొరపాటున ఎంపీకి గౌరవ వందనం సమర్పించారు. దీనిపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించాం" అని తెలిపారు. ప్రొటోకాల్ నిబంధనల ప్రకారం, ఎంపీలకు కేవలం సెల్యూట్ మాత్రమే చేయాల్సి ఉంటుంది. 'గార్డ్ ఆఫ్ హానర్'ను కేవలం నిర్దేశిత ఉన్నతాధికారులకు మాత్రమే ఇస్తారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయింది. విచారణ నివేదిక ఆధారంగా నిబంధనల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

మోదీ, షా, ఒవైసీది ఒకటే జట్టు: అసదుద్దీన్‌పై తొలిసారి రేవంత్ ఫైర్

మొదటిపేజీ తరువాయి – అసదుద్దీన్ ఒవైసీపై నేరుగా విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు ఒవైసీ కూడా మత రాజకీయాలు చేస్తూ పరస్పరం రాజకీయ లబ్ధి పొందుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ ముగ్గురి రాజకీయ వైరుధ్యం కేవలం ప్రజలను మభ్యపెట్టడానికేనని పేర్కొన్నారు. మోదీ, అమిత్ షా ఒకవైపు హిందువులను, మరోవైపు అసదుద్దీన్ ఒవైసీ ముస్లింలను ఏకం చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ మతపరమైన చీలిక ద్వారా మూడు పార్టీలూ ప్రయోజనం పొందుతున్నాయని రేవంత్ విశ్లేషించారు. 70 ఏళ్లుగా కాంగ్రెస్ మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలు చేసిందన్న బీజేపీ ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. తమ పార్టీ మతం, కులంతో సంబంధం లేకుండా సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్ నేత ఆజం ఖాన్ చేసిన 'హైదరాబాదీ బిర్యానీ' వ్యాఖ్యలను గుర్తుచేస్తూ ఒవైసీ రాజకీయాలు ఒక ప్రాంతానికే పరిమితమని పరోక్షంగా ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీకి ఏమాత్రం బలం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ మాత్రమే ప్రధాన ప్రత్యర్థి అని రేవంత్



రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోయిన విషయాన్ని గుర్తుచేశారు. "నిజంగా ధైర్యం ఉంటే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి అసదుద్దీన్ ఒవైసీని ఓడించాలి" అని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పైనా రేవంత్ తన విమర్శల దాడిని కొనసాగించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను 'రావణాసురుడు'గా, కేటీఆర్‌ను 'మేనేజ్‌మెంట్ కోటా' నేతగా అభివర్ణించారు. అదే సమయంలో, లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను పెంచే ప్రతిపాదనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాబల్యం తగ్గిపోతుందని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

రేవంత్ సీఎం కుర్చీకి ఎసరు?

మొదటిపేజీ తరువాయి – ప్రాంత ఎమ్మెల్యేలతో చేతులు కలిపితే ముఖ్యమంత్రి మార్పు దిశగా రాజకీయ పరిణామాలు చోటుచేసుకునే అవకాశముందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రెండు ఉమ్మడి జిల్లాల్లో సుమారు 20 మంది ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకున్నారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గంపై ప్రచారం జరుగుతోంది. మరో 10 నుంచి 15 మంది ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకోగలిగితే సీఎం మార్పు అంశం మరింత బలంగా తెరపైకి రావచ్చన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. నల్గొండ జిల్లా రాజకీయాల్లో కీలక సమీకరణలు చోటుచేసుకుంటే, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లేదా ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం పదవికి ప్రత్యామ్నాయంగా నిలుస్తారా? అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ పరిణామాలపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

సొంత ఎమ్మెల్యేల విమర్శలతో కలకలం

ఇటీవల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై చేసిన వ్యాఖ్యలు పార్టీలో చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ పనితీరు, నిధుల కేటాయింపు, ఎమ్మెల్యేల ప్రాధాన్యత వంటి అంశాలపై అసంతృప్తి పెరుగుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. నిధుల కేటాయింపుల విషయంలో అసంతృప్తితో ఉన్న రాజగోపాల్ రెడ్డితో పాటు మరికొందరు ఎమ్మెల్యేలు సమావేశమైనట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే మంత్రి పదవుల విషయంలో ఆశించిన ప్రాధాన్యత దక్కని కొందరు ఎమ్మెల్యేలు నాయకత్వ మార్పునకు అనుకూలంగా ఉన్నారన్న ఊహాగానాలు కాంగ్రెస్ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి.



కొండా సురేఖ అంశం.. మరో రాజకీయ కోణం

మంత్రి పదవి కోల్పోయిన కొండా సురేఖ విషయంలోనూ రాజకీయంగా కీలక పరిణామాలు చోటుచేసుకోవచ్చన్న చర్చ సాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డిపై అసంతృప్తితో ఉన్న నాయకులు భవిష్యత్తులో ఒకే వేదికపైకి వస్తారా? నాయకత్వ మార్పు కోసం అంతర్గతంగా ప్రయత్నాలు జరుగుతున్నాయా? అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర అంశంగా మారింది. మరోవైపు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన, అవినీతి ఆరోపణలకు సంబంధించిన అంశాలపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తున్నారన్న ప్రచారం కూడా వినిపిస్తోంది. ఈ ఆరోపణలకు సంబంధించి బహిరంగంగా ధృవీకరించిన ఆధారాలు వెలుగులోకి రాకపోవడంతో రాజకీయ ప్రచారంగానే చూడాల్సి ఉంది.

30 మంది ఎమ్మెల్యేలు ఒక్కటైతే?

కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పు అంశం కేవలం కొందరి అసంతృప్తికే పరిమితం కాకుండా, గణనీయమైన సంఖ్యలో ఎమ్మెల్యేలు ఒకే అభిప్రాయంతో ముందుకు వస్తే పార్టీ అధిష్టానం జోక్యం చేసుకునే పరిస్థితులు ఏర్పడవచ్చన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కనీసం 30 మంది ఎమ్మెల్యేలు నాయకత్వ మార్పు దిశగా ఏకతాటిపైకి వస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజకీయ సవాలు ఎదురవుతుందన్న చర్చ సాగుతోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పులపై గతంలో జరిగిన పరిణామాలు తెలంగాణ కాంగ్రెస్‌లోనూ చర్చకు వస్తున్నాయి. పార్టీ అధిష్టానం రాష్ట్ర నాయకత్వంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? ఎమ్మెల్యేల అసంతృప్తిని చల్లార్చే ప్రయత్నం చేస్తుందా? లేక నాయకత్వ మార్పుపై కొత్త సమీకరణాలకు తెరతీస్తుందా? ప్రస్తుతానికి ఇవన్నీ రాజకీయ వర్గాల్లో సాగుతున్న చర్చలు, ఊహాగానాలే. కానీ కాంగ్రెస్‌లో అసమ్మతి స్వరాలు పెరుగుతున్నాయన్న ప్రచారం మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కొత్త ఉత్కంఠకు తెరలేపుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఇది నిజమైన సవాలుగా మారుతుందా? లేక అంతర్గత అసంతృప్తిని అధిష్టానం చాకచక్యంగా చల్లారుస్తుందా? వేచి చూడాల్సిందే!

ఆర్బీఐ నివేదికను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

మొదటిపేజీ తరువాయి – కేసీఆర్ హయాంలో అభివృద్ధి బాటలో సాగిన తెలంగాణ గ్రామాలు, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో నిధుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల ఖర్చులు భారీగా తగ్గిపోయాయని పేర్కొంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన 'ఫైనాన్సెస్ ఆఫ్ పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్' నివేదికను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఈ వివరాలను వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలోని గ్రామ పంచాయతీలు సగటున ఒక్కొక్కటి రూ.16.59 లక్షలు ఖర్చు చేయగా, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో 2024-25 నాటికి ఆ మొత్తం రూ.6.24 లక్షలకు పడిపోయిందని ఆయన తెలిపారు. ప్రజలు కట్టిన పన్నులు, ప్రభుత్వం తెస్తున్న అప్పులు అభివృద్ధి పనులకు చేరడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనలో పల్లె నుంచి పట్నం వరకు ఎక్కడా అభివృద్ధి కనిపించడం లేదని, జరుగుతున్నదంతా విధ్వంసమేనని కేటీఆర్ పేర్కొన్నారు.

పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు

మొదటిపేజీ తరువాయి – సొంత పార్టీపై చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. పార్టీ లైన్ దాటి మాట్లాడే నేతలపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అంశాన్ని అధిష్ఠానం చూసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, పార్టీ అంతర్గత వ్యవహారాలపై ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం కొంచెం ఎక్కువైంది. పార్టీ లైన్ దాటి మాట్లాడే వారిపై క్రమశిక్షణ చర్యల గురించి ఏఐసీసీ చూసుకుంటుంది. ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి వ్యాఖ్యలను ఏఐసీసీ నిశితంగా పరిశీలిస్తోంది" అని తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ బలంగా ఉందంటూ చేసిన వ్యాఖ్యలు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రభుత్వ స్థిరత్వం, పనితీరుపై మాట్లాడిన అంశాలు పార్టీలో తీవ్ర చర్చకు దారితీసిన నేపథ్యంలో పీసీసీ చీఫ్ ఈ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా క్రమశిక్షణ ప్రాధాన్యతను వివరిస్తూ ఆయన గత ఉదంతాన్ని గుర్తుచేశారు. "గతంలో కొండా సురేఖ విషయంలోనూ మొదటిసారే చర్యలు తీసుకోలేదు. పలుమార్లు హెచ్చరించాం. తీరు మారకపోవడంతోనే చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. క్రమశిక్షణ ముందు అందరూ సమానమే. దేనికైనా సరైన సమయం ఉంటుంది" అని స్పష్టం చేశారు. పార్టీలో ప్రతి ఒక్కరూ నిబంధనలకు కట్టుబడి ఉండాలని, ఎవరైనా పరిధి దాటి ప్రవర్తిస్తే అధిష్ఠానం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

2027 గోదావరి పుష్కరాల తేదీలు ఇవే

మొదటిపేజీ తరువాయి – జరగనున్నాయి. ఈ పవిత్ర మహోత్సవానికి దేశవిదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

రూ.3,723 కోట్లతో అభివృద్ధి పనులు

పుష్కరాల నిర్వహణ నిమిత్తం మొత్తం 22 శాఖల పరిధిలో రూ.3,723.69 కోట్ల అంచనా వ్యయంతో 4,862 పనులకు సంబంధించిన ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారు. వీటిలో ఇప్పటికే రూ.2,051.70 కోట్ల విలువైన 2,260 పనులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ప్రస్తుతం దాదాపు రూ.649.70 కోట్ల విలువైన 659 పనులు ప్రారంభం కాగా, రూ.25.53 కోట్ల విలువైన 69 పనులు పూర్తయ్యాయి. పనుల పురోగతి, నిధుల వినియోగాన్ని పారదర్శకంగా పర్యవేక్షించేందుకు అన్ని శాఖలు జిల్లాల వారీగా వివరాలను ప్రత్యేక పోర్టల్‌లో నమోదు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ప్రజా భాగస్వామ్యం -- పకడ్బందీ ఏర్పాట్లు

ఈ పుష్కరాలను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువత సహకారాన్ని పెద్దఎత్తున తీసుకోవాలని సూచించారు. విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఇప్పటి నుంచే శిక్షణ ఇవ్వాలని, శాఖల మధ్య సమన్వయం కోసం నిరంతరం సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.

440 ఘాట్లు.. విస్తృత మౌలిక వసతులు

గోదావరి పరివాహక ప్రాంతంలోని 440 ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర పారిశుధ్య నిర్వహణ, వ్యర్థాల తొలగింపు, తాగునీరు, విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం రూ.464 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. వైదిక ఆచారాల నిర్వహణ, భక్తుల బస, వాహనాల పార్కింగ్ కోసం విస్తృత స్థలాలను కేటాయిస్తున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు, రద్దీని నియంత్రించేందుకు 268.12 కిలోమీటర్ల మేర పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయనున్నారు.

రవాణా, రైల్వే సేవలు

పుష్కరాల సమయంలో భక్తుల ప్రయాణ సౌకర్యార్థం ఆర్టీసీ ఆధ్వర్యంలో 4,000 ప్రత్యేక బస్సులు, పర్యావరణహితంగా ఉండేలా మరో 649 గ్రీన్ బస్సులను నడపనున్నారు. అలాగే రైల్వేశాఖ సహకారంతో 1,560 ప్రత్యేక రైళ్లను నడిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో అదనపు ప్లాట్‌ఫారంతో పాటు కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నారు.

సాంకేతికత వినియోగం -- వైద్య సేవలు

పుష్కర ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించేందుకు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చే భక్తులకు సులభంగా సమాచారం అందించేందుకు 135 భాషల్లో సేవలందించే ప్రత్యేక ఏఐ చాట్‌బాట్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నారు. అత్యవసర వైద్య సేవల కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా 100 పడకలను సిద్ధం చేయనున్నారు. ప్రతి ఘాట్ వద్ద వైద్య బృందాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.



ప్రాజెక్టులు -- పర్యావరణ పరిరక్షణ

సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ ఆధునికీకరణ, అభివృద్ధి పనులను 2027 ఏప్రిల్ నాటికి పూర్తి చే

జగ్గంపేటలో కార్తీక శోభ: డిసెంబర్ 6న కాపు వనభోజనాలకు ఘన ఏర్పాట్లు

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కు ఆహ్వానం





జగ్గంపేట, నవంబర్ 21 (అఖండ భూమి న్యూస్): స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు మీసాల చినబాబు ఆధ్వర్యంలో కాపు సంఘం నాయకులు జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ గారిని, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. డిసెంబర్ 6వ తేదీన గోకవరం రోడ్డులోని కాపు సామాజిక భవనంలో కార్తీకమాస కాపు వనభోజనాలను ఘనంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ వనభోజన కార్యక్రమానికి విచ్చేసి కాపు సోదరులతో కలిసి వనభోజనాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా వనభోజనాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ నుంచి పలు సూచనలు, సలహాలు తీసుకున్నారు. కార్తీకమాసం పవిత్రతను చాటుతూ కాపు కుటుంబాలన్నీ ఒకచోట చేరి ఆత్మీయత, ఐక్యతను చాటేలా ఈ వనభోజనాలు నిర్వహిస్తున్నామని, జగ్గంపేట నియోజకవర్గంలోని కాపు సోదరులు, సోదరీమణులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మీసాల చినబాబు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జీను మణిబాబు, కాపు నాయకులు మారిశెట్టి భద్రం గౌరవ అధ్యక్షులు దవులూరి ఈశ్వరరావు, జీను పెద రాంబాబు, మారిశెట్టి రాధా, తోలేటి సూర్యనారాయణ, మసకపల్లి భైరవ స్వామి, పుర్రే సూరన్న, రాయి సాయి, తోట బుచ్చిరాజు, ఎంపీటీసీ గుండా శ్రీను, సూపరపు రెడ్డి నరేష్, కూనపురెడ్డి చిన్ని,గోన చక్ర రావు , మొగిలివెంకటేశ్వరరావు , గెడ్డమూరి బాబ్జి , విస్సాకోటి త్రిమూర్తులు తదితర కాపు నాయకులు పాల్గొన్నారు.

మల్లిశాలలో కూటమి క్లీన్ స్వీప్: సర్పంచ్‌గా ముంద్రు కృష్ణారావు (ఎర్రబాబు), 14 వార్డులు ఏకగ్రీవం

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘన సత్కారం





కాకినాడ జిల్లా జగ్గంపేట, **నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్):** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో తెలుగుదేశం పార్టీకి ఘన విజయం లభించింది. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా టీడీపీ సీనియర్ నాయకులు ముంద్రు కృష్ణారావు అలియాస్ ఎర్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతో పాటు 14 వార్డుల సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. శనివారం జగ్గంపేట రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ ముంద్రు కృష్ణారావు, వార్డు సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏకగ్రీవ ఎన్నికకు కృషి చేసిన గ్రామ నాయకులందరినీ మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మల్లిశాల గ్రామ ప్రజలు చూపిన ఐక్యత, విశ్వాసం అభినందనీయమన్నారు. ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అంటే గ్రామ ప్రజలందరి ఆశీర్వాదం లభించినట్లేనని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. గెలిచిన సర్పంచ్, వార్డు సభ్యులు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికే ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి వార్డులో తాగునీరు, పారిశుధ్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్ల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని, ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించి మల్లిశాలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జీను మణిబాబు, పైడిపాల సూరిబాబు, పైడిపాల సత్తిబాబు, పల్లికొండ భద్రం, సియాదూల పెద్దకాపు, సర్వసిద్ధి లక్ష్మణరావు, తొట్టిపూడి నాగేశ్వరరావు, కానవరెడ్డి రామకృష్ణ, సేవా వెంకన్న బాబు, కానవరెడ్డి నాగు, సాత్రాతి జగ్గారావు, చీకట్ల వీరబాబు, చింతా సురేష్, జనసేన నాయకులు మడక శ్రీను, కక్కల రమేష్, చందక రాజు, గేసాల గంగరాజు, గేసాల లోవ సత్యనారాయణ, నరిచే జగన్నాథ స్వామి, సేనాపతి విజయ్, మట్టి సింగరం, కర్రి రాధాకృష్ణ తదితర మల్లిశాల కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జె. ఎర్రపాలెం గ్రామంలో రైతులకు నూతన ఎరువుల పంపిణ



J. Errapalem Rythu Seva Kendram lo raitulaku FFS vidhanam gurinchi vivaristunna Mandal Vyavasaya Adhikari , Rajanagaram

ఈ రోజు అనగా 21/11/26 మండల వ్యవసాయ అధికారి, రాజానగరం వారు,

జె. ఎర్రపాలెం గ్రామంలో రైతులకు నూతన ఎరువుల పంపిణీ విధానం,

అలాగే ఖీఖీూ – ఎరువుల నిర్వహణ వ్యవస్థ గురించి రైతులకు వివరించారు.

ఈ ఖీఖీూ వ్యవస్థలో రైతులు నేరుగా ఖీఖుతీఎవతీ ×ణ లేక ఆధార్ ఆధారంగా లాగిన్ అయి, సాగు చేస్తున్న భూమిని నమోదు చేసి, పంటకు అవసరమైన ఎరువులను సొంతంగా బుక్ చేసుకునే విధానాన్ని క్షుణ్ణంగా వివరించారు.

ఈ విధానంలో రైతులకు :

– పారదర్శకమైన ఎరువుల పంపిణీ,

– ఎరువుల కొరత, దుర్వినియోగం నివారణ,

– రైతు స్వయంగా బుక్ చేసే సులభ్యం,

– డీలర్ వద్ద ూ= జశీఎవ ద్వారా విగతమైన విక్రయం గురించి తెలియబరిచారు.

ఈ ఖీఖీూ పద్ధతికి సహాయంగా రైతు సేవా కేంద్రం వద్ద ఎవశ్రీజూ ణవంఎ రాజానగరం మండలంలో ప్రతి రైతు సేవా కేంద్రంలో పెట్టడం జరిగింది. కార్యాలయం వద్ద, ప్రైవేట్ డీలర్ వద్ద కూడా ఎవశ్రీజూ ణవంఎ పెట్టబడినది.

కావున రైతులు మండల వ్యవసాయ అధికారి, రైతు సేవా సిబ్బంది, డీలర్ల దగ్గర సహాయం పొంది ఎరువుల కొనుగోలు చేసుకోవచ్చు.

మినర్వా విద్యార్థులతో కార్తీక వన సమారాధన





కాకినాడ జిల్లా గండేపల్లి మురారి నవంబర్ 21 : (ప్రభాత కిరణమ్ ప్రతినిధి): కార్తీక మాసం ఆధ్యాత్మిక విశిష్టతను, భారతీయ సంస్కృతి--సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో మినర్వా నెక్ట్‌జెన్ స్కూల్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులను కొండం మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ పరిసరాల్లోని ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదిస్తూ, కార్తీక మాస ప్రాశస్త్యాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులకు పుస్తక విజ్ఞానంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిచయం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భక్తి భావం, క్రమశిక్షణ, ఐక్యత, పరస్పర సహకారం, మన సంస్కృతి--సంప్రదాయాల పట్ల గౌరవభావం పెంపొందేలా చేశారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి విద్యతో పాటు విలువలు, సంస్కృతి, సంప్రదాయాల పరిచయం కూడా అవసరమనే ఉద్దేశంతో మినర్వా విద్యాసంస్థలు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి అని చైర్మన్ ముత్యాల మురళి కృష్ణ తెలియ చేశారు. భావితరాలకు మన సంస్కృతి--సంప్రదాయాలను పరిచయం చేస్తూ, విలువలతో కూడిన విద్యను అందించడమే మినర్వా విద్యాసంస్థల లక్ష్యం. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోటి నారాయణ , దొర,లక్ష్మణ్ కుమార్,జెస్సీ, అలేఖ్య, శరణ్య,శృతి,సునీత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కుల వారోత్సవాలు – బాలల హక్కుల దినోత్సవం

బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత





కాకినాడ జిల్లా, జగ్గంపేట **నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్):** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మిషన్ వాత్సల్య ఆధ్వర్యంలో, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జగ్గంపేట వారి సంయుక్త ఆధ్వర్యంలో జగ్గంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాలు, బాలల హక్కుల దినోత్సవం, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ అవగాహన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో 700 మంది చిన్నారులు పాల్గొని బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గట్టిగా ప్రతిజ్ఞ చేశారు. చిన్నారుల గొంతు ఒక్కటై మార్మోగింది. సంతోషమైన బాల్యం.. సురక్షితమైన భవిష్యత్తు.. అనే నినాదంతో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిడిపిఓ పూర్ణిమ మాట్లాడుతూ..

ప్రతి బిడ్డకు గౌరవంగా, స్వేచ్ఛగా, ఆరోగ్యంగా, సురక్షితమైన వాతావరణంలో జీవించే హక్కు ఉంది. బాలల హక్కులను పరిరక్షించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, సమాజం మరియు ప్రభుత్వ బాధ్యత.

బాలల ముఖ్యమైన నాలుగు హక్కులు

1. జీవించే హక్కు
2. అభివృద్ధి హక్కు
3. రక్షణ హక్కు
4. భాగస్వామ్య హక్కు ఉంటాయని. పిల్లలు అభిప్రాయం నికి విలువ ను ఇవ్వాలని . వారి మాటలను వినాలి, నిర్ణయాల్లో వయస్సుకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి.అన్నారు. "పిల్లలు దేశ భవిష్యత్తు మాత్రమే కాదు, నేటి సమాజంలో అత్యంత విలువైన భాగం. ప్రతి బిడ్డకు ప్రేమ, రక్షణ, పోషణ, విద్య, గౌరవం అందించడం మనందరి బాధ్యత. బాలల హక్కులను కాపాడటం అంటే వారి బాల్యాన్ని కాపాడటం. బాల బాలికలకు సురక్షితమైన, ఆనందకరమైన వాతావరణంగా ఉండాలి."అన్నారు

ఈ సందర్భంగా హై స్కూల్ హెడ్మాస్టర్ టీవీఎస్ రంగారావు మాట్లాడుతూ..

పిల్లలు మన భవిష్యత్తు బంగారమని, వారి చేతిలో పుస్తకం ఉండాలి కానీ పెళ్లి తాళి కాదని తెలిపారు. ఉపాధ్యాయులుగా ప్రతి బిడ్డ చదువు కోసం అండగా ఉంటామని, బాల్య వివాహ రహిత జగ్గంపేట కోసం అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. పిల్లలందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు, అంగన్వాడీ సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో కార్తీక శోభ: డిసెంబర్ 6న

కాపు వనభోజనాలకు ఘన ఏర్పాట్లు

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కు ఆహ్వానం



జగ్గంపేట, **నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు మీసాల చినబాబు ఆధ్వర్యంలో కాపు సంఘం నాయకులు జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ గారిని, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. డిసెంబర్ 6వ తేదీన గోకవరం రోడ్డులోని కాపు సామాజిక భవనంలో కార్తీకమాస కాపు వనభోజనాలను ఘనంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ వనభోజన కార్యక్రమానికి విచ్చేసి కాపు సోదరులతో కలిసి వనభోజనాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా వనభోజనాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ నుంచి పలు సూచనలు, సలహాలు తీసుకున్నారు. కార్తీకమాసం పవిత్రతను చాటుతూ కాపు కుటుంబాలన్నీ ఒకచోట చేరి ఆత్మీయత, ఐక్యతను చాటేలా ఈ వనభోజనాలు నిర్వహిస్తున్నామని, జగ్గంపేట నియోజకవర్గంలోని కాపు సోదరులు, సోదరీమణులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మీసాల చినబాబు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జీను మణిబాబు, కాపు నాయకులు మారిశెట్టి భద్రం గౌరవ అధ్యక్షులు దవులూరి ఈశ్వరరావు, జీను పెద రాంబాబు, మారిశెట్టి రాధా, తోలేటి సూర్యనారాయణ, మసకపల్లి భైరవ స్వామి, పుర్రే సూరన్న, రాయి సాయి, తోట బుచ్చిరాజు, ఎంపీటీసీ గుండా శ్రీను, సూపరపు రెడ్డి నరేష్, కూనపురెడ్డి చిన్ని,గోన చక్ర రావు , మొగిలివెంకటేశ్వరరావు , గెడ్డమూరి బాబ్జి , విస్సాకోటి త్రిమూర్తులు తదితర కాపు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థిని కర్రతో 10 దెబ్బలు కొట్టిన ఉపాధ్యాయుడు తాటి సత్తిబాబు

ఈ ఉపాధ్యాయుడిపై ఐటీడీఏ అధికారులు చర్యలు తీసుకోవాలి

తుడుందెబ్బ గిరిజన సంఘం,పి.వై.ఎల్ యువజన సంఘం డిమాండ్



దుమ్ముగూడెం, నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు పంచాయతీ, గడ్డరోగట్టు గ్రామంలోని గిరిజన ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు తాటి సత్తిబాబు (గోవిందపురం గ్రామం) గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులను కారణం లేకుండా లెక్కలు ఎలా చెయ్యాలో చెప్పకుండా కర్రతో ఇష్టానుసారంగా కొడుతు కాళ్ళు మొక్కితే వదిలేస్తా అని కుంజ శ్రీవల్లి అనే విద్యార్థినిని పది దెబ్బలకు పైగా కొట్టారని తుడుందెబ్బ గిరిజన సంఘం,పి.వై. ఎల్ యువజన సంఘం ఆరోపించాయి. ఈ సందర్భంగా తుడుందెబ్బ గిరిజన సంఘం మండల కార్యదర్శి పర్సుక గోపాలకృష్ణ,పి. వై.ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్,ఉపాధ్యక్షులు ఉబ్బ రామారావు మాట్లాడుతూ.... విద్యార్థులకు చదువు చెప్పి తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడే విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ,చెప్పుకోలేని విధంగా కొడుతూ, నడుము,తొడలపై గిల్లడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై గతంలోనే ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి మార్పు రాలేదని,అందుకే ఇప్పుడు ఐటీడీఏ అధికారులు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

డిమాండ్లు

1. తాటి సత్తిబాబు ఉపాధ్యాయుడిపై తక్షణమే విచారణ జరిపి సస్పెండ్ చేయాలి.
2. విద్యార్థిని కుంజ శ్రీవల్లితో పాటు బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలి, వైద్య పరీక్షలు చేయించాలి.
3. పాఠశాలలో ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

లేని యెడల ఆదివాసీ సంఘాలను, ప్రజాసంఘాలను ఐక్యం చేసి దుమ్ముగూడెం6

మండలాన్ని కేంద్రంగా చేసుకొని ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం భద్రాచలం డివిజన్ కార్యదర్శి మట్టా నరసింహారావు, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి కామ్రేడ్ కొంజ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రైతు వ్యతిరేక విధానాలపై ఈనెల 26న జరిగే నిరసనలను జయప్రదం చేయండి

కొండు బానేష్,జిల్లా కార్యదర్శి.

రైతు సంఘం(ఏఐకేఎస్)

లాల్ కుమార్ జిల్లా అధ్యక్షులు రైతు సంఘం(ఏఐకేఎంఎస్)

బెల్లంపల్లి నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): 21మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్క్ భవన్ లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...ఎల్ నినో(కరువు) ప్రభావం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12సంవత్సరాలకు పైగా అవుతున్నది 2014 ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ మేనిఫెస్టోలో మేము అధికారంలోకి వస్తే ఎమ్మెస్ స్వామి నాథన్ సిఫా రసులను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత చెప్పిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని అలాగే రెండవసారి గెలిచిన తర్వాత మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి రైతులను దోపిడీ చేసే విధంగా ఈ చట్టాలను తీసుకువస్తే దేశ రైతాంగం గుర్తించి 13 నెలల నిరాహార దీక్షలు ఢిల్లీ రాజధాని చుట్టూతా చేసి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ రైతాంగానికి క్షమాపణ చెప్తూ ముఖ్యంగా మీరు పెట్టిన డిమాండ్లను అన్నింటిని పరిష్కారం చేస్తానని నేటికీ పరిష్కారం చేయకుండా ఆ మూడు వ్యవసాయ చట్టాలను దొడ్డిదారిన తీసుకువచ్చే విధానంలో భాగంగా మార్కెట్ చట్టాన్ని తీసుకువచ్చి కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్రమైన కరువు ఏర్పడింది వేసిన పంటలు ఎండిపోయి ప్రాజెక్టులలో సాగునీరు పంటలకు విడువక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు.బ్యాంకులు పంట రుణాలకు కనీసం వడ్డీ మాపి చేయడం లేదు ఇన్పుట్ సబ్సిడీలు ఇవ్వడం లేదు కరువు వల్ల రకరకాల సమస్యల తో రైతంగం కొట్టు మిట్టడు తున్నారని, మంచిర్యాల జిల్లాలో ఎల్ ని నో ప్రభావం తీవ్రంగా ఉన్నది రాష్ట్ర వ్యాప్తంగా చాలా తక్కువ వర్షపాతం నమోదై నమోదయిందని ఈ కారణంగా జిల్లా వ్యాప్తంగఎక్కడ వేసిన పంటలు అక్కడ ఎండి ఎండిపోతున్నాయని,కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయచట్టాలను రద్దు చేస్తూ 2021డిసెంబర్ 9న రైతు లకు ఇచ్చినఅన్ని హామీలను అమలు చేయాలని,రాష్ట్రం లో ఎల్ ని నో ప్రభావం కరువు వచ్చి వచ్చిన అన్ని సమస్య లను పరిస్కారించాలని, జిల్లాలో శాశ్వత సాగు నీటి సమస్య ను పరిస్కారం చేయాలని నవంబర్ 26న మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరుగు ధర్నాకు రైతులు,కార్మికులు, వ్యవసాయకూలీలు తదితర వర్గాలన్ని అధిక సంఖ్య లో పాల్గొని జయ ప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఇందారపు రాజేష్ రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి,దొండ ప్రభాకర్ రైతు సంఘశీ ఉపాధ్యక్షులు, శ్రీనివాస్,తిరుపతి,తదితరులు పాల్గో న్నారు.



సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గోవా వృషభ కళ్యాణం తులసీ దామోదర కళ్యాణం







అనంతపురం (నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): పవిత్ర కార్తీక మాసాన్ని క్షీరాబ్ది ద్వాదశి పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు కొల్హాపూర్ మహాలక్ష్మి దేవాలయం వలి స్వామి ఆశ్రమం నందు సాంప్రదాయపద్ధంగా తులసీ దామోదర కళ్యాణం మరియు గురు గో వృషభ కళ్యాణం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పుబ్బ రాజ విజయ్ కుమార్ పురోహితులు సంప్రదాయపద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి వై రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వలి స్వామి ఆశ్రమ నిర్వాహకులు డిఎస్ విజయ్ కుమార్ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ వలీ స్వామి ఆశ్రమ కార్య నిర్వాహక సభ్యులు జయచంద్ర రెడ్డి సరస్వతమ్మ నాగభూషణం చంద్ర శేఖర్ బాబు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సరుగుడు టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గోము చిన్నమ్మలు



నాతవరం నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): సరుగుడు గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గోము చిన్నమ్మ శనివారం సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కావాలంటే కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించి మీ అందరికీ సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సరుగుడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏనుగుల సతీష్ సరుగుడు ఎంపిటిసి బండి సీతారత్నం నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పట్టెం రాజబాబు మాజీ సర్పంచ్ గొల్లపల్లి గంగరాజు మాజీ సరుగుడు వైస్ సర్పంచ్ బండి శివరామకృష్ణ చిట్టమూరి కొండబాబు నూకరత్నం మద్దెల గంగాధర యువత మహిళలు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

కొత్తమల్లంపేట, చిన్నయ్యపాలెంలో టీడీపీ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు

బరిలో శింగంపల్లి సత్యవతి, ఇసంశెట్టి సురేష్

పార్టీ శ్రేణుల సమక్షంలో ఎన్నికల అధికారికి పత్రాల సమర్పణ





గొలుగొండ నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): గొలుగొండ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందడి రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కొత్తమల్లం పేట గ్రామపంచాయతీ టీడీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా శింగంపల్లి సత్యవతి, చిన్నయ్యపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఇసంశెట్టి సురేష్ నామినేషన్లు దాఖలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల కేంద్రానికి చేరుకున్న అభ్యర్థులు ఎన్నికల అధికారి జి. గిరీష్ రెడ్డికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ల సందర్భంగా పార్టీ శ్రేణులు అభ్యర్థులకు మద్దతుగా నిలిచి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో చోద్యం కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు చిటికెల సాంబమూర్తి, ఎంపీటీసీ బొడ్డు రమణి, టీడీపీ నాయకుడు బొడ్డు రమణ, విశాఖ డెయిరీ డైరెక్టర్ చిటికెల రాజకుమారి తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో అభ్యర్థుల ఎంపిక, నామినేషన్ల దాఖలుతో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. రానున్న రోజుల్లో ప్రచారం మరింత ఊపందుకునే అవకాశం కనిపిస్తోంది.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత...!

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీ నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): నిరుపేదలకు కొండంత అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు.. నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో అనారోగ్య కారణంగా వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం నాడు స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నందు మున్సిపాలిటీకి చెందిన 17 మంది లబ్ధిదారులకు గాను 6,66,000/- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐతరాజు మల్లేస్తులతో కలిసి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అందజేశారు..ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ బుషిపాక వాసు, 7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మా-వెంకన్న, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, కో-ఆప్షన్ సభ్యులు మొగుదాల సత్తమ్మ-వెంకన్న, చేనేత సహకార సంఘం డైరెక్టర్ జూలూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు...

జనసంద్రంగా మారిన తిరువీధి రమేష్ శెట్టి నామినేషన్ ర్యాలీ!

కులమతాలకు అతీతంగా మద్దతు పలుకుతున్న గ్రామ ప్రజలు.. ప్రజాసేవే లక్ష్యంగా ముందడుగు

గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే బాధ్యతను తనకు అప్పగించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసిన సర్పంచ్ అభ్యర్థి తిరువీధి రమేష్ శెట్టి







వెల్దుర్తి, నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): మండల కేంద్రమైన వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో ప్రజల ఆదరణతో తిరువీధి రమేష్ శెట్టి ముందడుగు వేశారు. శనివారం ఆయన నామినేషన్ దాఖలు కార్యక్రమం విశేష జనసందోహం మధ్య ఉత్సాహభరితంగా సాగింది. కులమతాలకు అతీతంగా గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు, మహిళలు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనకు మద్దతు పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తన స్వగృహం నుంచి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా పాత బస్టాండ్ వరకు మేళతాళాలు, ప్రజల నినాదాల మధ్య ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ పురవీధులు జనసందోహంతో సందడిగా మారాయి. అనంతరం వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న తిరువీధి రమేష్ శెట్టి ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. అధికారులు నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా తిరువీధి రమేష్ శెట్టి మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆదరాభిమానాలు, ఆశీస్సులే తనకు కొండంత బలమని పేర్కొన్నారు. సర్పంచ్ పదవి అనేది కేవలం అధికార హోదా కాదని, గ్రామంలోని ప్రతి కుటుంబానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని అన్నారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలనే సంకల్పంతోనే ఎన్నికల బరిలో నిలిచినట్లు తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ, అంతర్గత రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, మురుగునీటి కాలువల నిర్మాణం, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం, వృద్ధులు, మహిళలు, యువత అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా గ్రామ ఐక్యతను కాపాడుతూ అభివృద్ధి పథంలో వెల్దుర్తిని ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు తనకు ఒక్క అవకాశం కల్పిస్తే నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సేవా కార్యక్రమాల ద్వారా వారి ఆదరాభిమానాలకు తగిన న్యాయం చేస్తానని కోరారు. తిరువీధి రమేష్ శెట్టి నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడం వెల్దుర్తి గ్రామంలో ఎన్నికల సందడిని మరింత పెంచింది.

విశేష ప్రజాదరణ.. జనసందోహం మధ్య బొమ్మన రమాకాంత రెడ్డి నామినేషన్!

అడుగడుగునా ప్రజా మద్దతు.. ఉత్సాహభరితంగా సాగిన ర్యాలీ

టీడీపీ మద్దతుదారుల ముక్తకంఠ మద్దతు.. తండ్రి ఆశయాలు, సేవా స్ఫూర్తితో ప్రజలకు అండగా నిలుస్తానంటున్న సర్పంచ్ అభ్యర్థి బొమ్మన రమాకాంత రెడ్డి







వెల్దుర్తి, నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో బొమ్మన రమాకాంత రెడ్డి నామినేషన్ కార్యక్రమం విశేష ప్రజాదరణ, ప్రజా మద్దతు మధ్య ఉత్సాహభరితంగా సాగింది. శంకర్ రెడ్డి టీడీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీకి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అడుగడుగునా ప్రజల మద్దతు వెల్లువెత్తడంతో ర్యాలీ జనసందోహంగా మారింది. పాత బస్టాండ్ మీదుగా మేళతాళాలు, నినాదాల మధ్య సాగిన ర్యాలీ గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకుంది. అనంతరం ఎన్నికల అధికారుల సమక్షంలో బొమ్మన రమాకాంత రెడ్డి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ మద్దతుదారులు ముక్తకంఠంతో ఆయనకు మద్దతు ప్రకటించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తన తండ్రి చేసిన ప్రజాసేవ, గ్రామానికి అందించిన సేవలను ఆదర్శంగా తీసుకొని ప్రజల మధ్యకు వస్తున్నానని బొమ్మన రమాకాంత రెడ్డి పేర్కొన్నారు. తన తండ్రి సంపాదించిన ప్రజాభిమానం, నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలన్నదే తన సంకల్పమని తెలిపారు. సర్పంచ్ పదవి అంటే కేవలం హోదా కాదని, గ్రామంలోని ప్రతి కుటుంబానికి బాధ్యతగా నిలిచే సేవా అవకాశమని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వడం, మురుగునీటి కాలువలు, అంతర్గత రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గ్రామంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సహకరించడం, అర్హులైన వృద్ధులకు పింఛన్లు, మహిళలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులతో సమన్వయం చేయడం, విద్యార్థులకు విద్యా పరంగా ప్రోత్సాహం అందించడం, యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు అండగా నిలవడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడం, ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేయడం, గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం నిజమైన ప్రజాప్రతినిధి బాధ్యత అని తెలిపారు.తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ కలుపుకొని వెల్దుర్తి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని బొమ్మన రమాకాంత రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే పదవిని అధికారంగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావించి పనిచేస్తానని ఓటర్లను కోరారు. బొమ్మన రమాకాంత రెడ్డి నామినేషన్ ర్యాలీకి టీడీపీ శ్రేణులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో వెల్దుర్తిలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది.

కలుగొట్ల టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా రాగిమాను శేషమ్మ నామినేషన్

ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆశీస్సులతో.. వెల్దుర్తి సుబ్బరాయుడు అండదండలతో నామినేషన్ దాఖలు

వెల్దుర్తి నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): వెల్దుర్తి మండల పరిధిలోని కలుగొట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున రాగిమాను శేషమ్మ నామినేషన్ దాఖలు చేశారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆశీస్సులతో, వెల్దుర్తి సుబ్బరాయుడు అండదండలతో ఆమె ఎన్నికల బరిలో నిలిచారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమెకు మద్దతుగా నిలిచారు. గ్రామంలో పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు. నామినేషన్ కార్యక్రమంలో తోళ్ల రామకృష్ణ, రాగిమాను రామకృష్ణ, వెంకట్రాంరెడ్డి, చంద్రబాబు నాయుడు, మధు, శేఖర్‌తో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన నాయకులు, గ్రామ పెద్దలు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కలుగొట్ల గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాగిమాను శేషమ్మ నామినేషన్‌తో గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది.



పెద్దగూడెంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు. ఘనంగా జెండా ఆవిష్కరణ

మత్స్యకారుల ఐక్యత, సంక్షేమానికి కృషి చేయాలి ప్రజాప్రతినిధులు.



వనపర్తి జిల్లా నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామంలో నవంబర్ 21 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరుకాగా, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, క్రీడా శాఖ చైర్మన్ శివసేనారెడ్డి, వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి మేడిదొడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల అభ్యున్నతి, హక్కుల పరిరక్షణ, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘాల సభ్యులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సహాయ పథకం కింద లబ్ధిదారుల ఎంపికకు లాటరీ నిర్వహణ



హైదరాబాద్ జిల్లా నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి అమలు చేస్తున్న ఆర్థిక సహాయ పథకం కింద చిరు వ్యాపారాల ఏర్పాటుకు, ఈ-స్కూటర్ల పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమ్ సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో లాటరీ ప్రక్రియ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జితేందర్ రెడ్డి మాట్లాడుతూ దరఖాస్తుల పరిశీలనలో నిష్పక్షపాతంగా వ్యవహరించి, అర్హతలను ప్రామాణికంగా తీసుకొని లాటరీ ప్రక్రియ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసిన అధికారులను అభినందించారు. ఇలాంటి లక్ష్యిత సంక్షేమ, ఆర్థిక సహాయ పథకాలపై అర్హులైన వర్గాలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో ప్రచారం, అవగాహన కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు. జిల్లాలో చిరు వ్యాపారాల ఏర్పాటుకు సంబంధించి మొత్తం 390 దరఖాస్తులు అందగా, అట్టి దరఖాస్తుల పరిశీలన అనంతరం 150 మంది అర్హులుగా గుర్తించారు. వీరిలో నిర్దేశించిన 30 మంది లక్ష్యానికి అనుగుణంగా బహిరంగ లాటరీ ద్వారా 30 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. అదేవిధంగా ఈ-స్కూటర్ల పంపిణీకి నిర్దేశించిన 60 మంది లక్ష్యానికిగాను 44 మంది లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్, సభ్యులు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అశన్న, లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్, పాస్టర్లు కుమార్, ఆనంద్ పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రతకు సీఎం రిలీఫ్ ఫండ్ పేదల ఆరోగ్యానికి బీఆర్ఎస్ అండ



కుత్బుల్లాపూర్ నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ. వివేకానంద్ గౌడ్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్వోసీ ద్వారా మంజూరైన రూ.2,15,000 ఎల్ఓసీని జీడిమెట్ల డివిజన్ స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ కి చెందిన కూకట్ల సుధాకర్ కు చింతల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి, అవసరమైన సమయంలో అండగా నిలవడమే బీఆర్ఎస్ ప్రజాసేవ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్దిరాములు, సుధాకర్ గౌడ్ సమ్మయ్య నేత, ఆటో బలరాం చంద్రశేఖర్ రెడ్డి మహిళా నాయకురాలు అరుణారెడ్డి కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

శిల్పారామంలో అలరించిన కూచిపూడి నిత్య ప్రదర్శన





మాదాపూర్ నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా పద్మశ్రీ పద్మజ రెడ్డి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఈ ప్రదర్శనలో గణేశా నృత్యం, సద శివునకు వందనం, జతిస్వరం, నటేశ కౌతం, శివుడు తాండవమాడెను,శివ చరితం, భావములోన, నాగ స్తుతి, తాండవం, శివాష్టకం, అంశాలను కళాకారులూ గరిమ, సాయి శ్రీనిత, శాన్వి శ్రీ, రితిక, భూమి, అనన్య ,మాన్య, తేజస్విని, మిధున, రిత్విక, నియతి, హిమశ్రీ, నాయన, వేదంశి, అక్షర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం

ఆల్విన్ కాలనీ డీసీ చాముండేశ్వరి.. రోజుకో వార్డులో పర్యటన



కూకట్ పల్లి నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, చెత్త సేకరణ తదితర సమస్యలను ప్రజలు మై క్యూర్ యాప్, ఠ (ట్విట్టర్), సర్కిల్ కార్యాలయం ద్వారా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల చివరి నుంచి ప్రతిరోజూ ఒక వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అనుమతులు లేని నిర్మాణాలు, ప్రజా స్థలాల ఆక్రమణలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రీతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి : కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం.

5.22 లక్షల మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు

2,626 పోలియో కేంద్రాలు, 38 ట్రాన్సిట్ పాయింట్లు, 91 మొబైల్ బృందాల ఏర్పాటు

హైదరాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): హైదరాబాద్ జిల్లాలో నవంబర్ 22 న నిర్వహించనున్న సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ డే పల్స్ పోలియో కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవంబర్ 22న ఏర్పాటు చేసిన బూత్ లలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. బూత్‌లకు రాలేని చిన్నారులకు పోలియో చుక్కలు అందించేందుకు నవంబర్ 23, 24, 25 తేదీల్లో ఇంటింటి పర్యటన ద్వారా ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అంచనా జనాభా 45,85,995 కాగా, జిల్లాలో 0--5 సంవత్సరాల వయస్సు గల 5,22,814 మంది చిన్నారులకు, నవజాత శిశువులతో సహా, ఓరల్ పోలియో వ్యాక్సిన్ చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 9,26,153 ఇళ్లను వైద్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తల బృందాలు సందర్శించనున్నట్లు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 2,626 పోలియో బూత్‌లు, 38 ట్రాన్సిట్ పాయింట్లు, 91 మొబైల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేకంగా గుర్తించిన 205 హైరిస్క్ ప్రాంతాల్లో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కల కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ ప్రదేశాలు, సంచార జాతుల నివాస ప్రాంతాలు, తాత్కాలిక నివాసాలు, మార్కెట్లు, భిక్షాటన చేసే వారి ఆవాసాలు, దేవాలయాలు, చర్చిలు, గురుద్వారాలు, మసీదులు, వివాహ మండపాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలతో పాటు లుంబినీ పార్క్, ఎన్టీఆర్ గార్డెన్స్, నెహ్రూ జూలాజికల్ పార్క్ వంటి ప్రాంతాల్లోని చిన్నారులకు పోలియో చుక్కలు అందించేందుకు 91 మొబైల్ బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డిగ్రీ కళాశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ, నర్సింగ్, వైద్య విద్యార్థులు, కంటోన్మెంట్ పరిధిలోని ఎస్ హెచ్ ఓ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా మండళ్లు, ఇతర స్వచ్ఛంద కార్యకర్తలు భాగస్వాములు కానున్నట్లు తెలిపారు. పీడియాట్రిక్ క్లినిక్‌లు, ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లు, కార్పొరేట్ ఆసుపత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. పోలియో బూత్‌ల నిర్వహణకు ఒక్కో బూత్‌కు సుమారు నలుగురు



చొప్పున మొత్తం 10,504 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. వీరి పర్యవేక్షణకు 263 మంది సూపర్‌వైజర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లాలోని 91 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కార్యక్రమ అమలు, బూత్‌ల నిర్వహణ, ఇంటింటి పర్యటనలను పర్యవేక్షించేందుకు 11 మంది ఎస్ పి హెచ్ ఓ లు, డి ఎం హెచ్ ఓ కార్యాలయానికి చెందిన మరో ఏడుగురు జిల్లా స్థాయి అధికారులను నియమించినట్లు తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు అవసరమైన సమాచారం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు 7702555479 నంబర్‌ను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. జిల్లాలోని తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులందరికీ, నవజాత శిశువులతో సహా, తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 22న సమీపంలోని పోలియో బూత్‌కు చిన్నారులను తీసుకువెళ్లాలని, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

రూ.1.25 కోట్లతో శ్రీరాంనగర్, ఎన్టీఆర్ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం నిర్లక్ష్యం

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): గాజులరామారం సర్కిల్ రోడ్ మేస్త్రీ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్, ఎన్టీఆర్ నగర్‌లలో రూ.1.25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల, రెసిడెన్షియల్ పాఠశాల, ఆసుపత్రి వంటి కీలక అభివృద్ధి సంస్థలను తీసుకువచ్చానని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా అవి పక్క నియోజకవర్గానికి తరలిపోయాయని విమర్శించారు. తన హయాంలో సుమారు 40 వేల మందికి పెన్షన్లు మంజూరు చేయించానని, అనంతరం 15 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఒక్క పెన్షన్ కూడా మంజూరు చేయించలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో 6,600 చేయూత పెన్షన్లు అందించడంతో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.



గాజులరామారం సర్వే నంబర్ 307లో ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ నాయకులు విక్రయించి, నిరుపేదలకు అమ్మి వారిని నేడు రోడ్డున పడేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక స్థాయి ప్రస్తుత ఎమ్మెల్యేకు లేదని అన్నారు. కేసీఆర్ బొమ్మను చూపించి విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి ఎమ్మెల్యేగా గెలిచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, స్థానిక డివిజన్ అధ్యక్షుడు మధుసూదన్, డిసిసి సెక్రెటరీ బుచ్చిరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ జిమ్మి దేవేందర్, పున్నారెడ్డి, రషీద్, ఐలయ్య, సలీం తదితరులు పాల్గొన్నారు.

కల్తీ కల్లు తయారీకి వినియోగించే రసాయనాలు, మత్తు పదార్థాల సరఫరా దారుడిపై పీడీ యాక్ట్ అమలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా క్రైమ్ నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): క్లోరల్ హైడ్రేట్, ఆల్ప్రజోలం సరఫరా కేసుల్లో కీలక నిందితుడిగా ఉన్న సిద్దగొని రంగయ్యపై పీడీ యాక్ట్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశాలు. కల్తీ కల్లు తయారీకి వినియోగించే క్లోరల్ హైడ్రేట్, ఆల్ప్రజోలం వంటి మత్తు పదార్థాలను అక్రమంగా సరఫరా చేస్తూ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న సిద్దగొని రంగయ్య (45)పై పీడీ యాక్ట్ అమలు చేశారు. నిందితుడు సిద్దగొని రంగయ్యపై మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 25 కిలోల క్లోరల్ హైడ్రేట్ స్వాధీనం చేసుకున్న కేసుతో పాటు, నాచారం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో క్లోరల్ హైడ్రేట్ కేసు, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఆల్ప్రజోలం సరఫరాకు సంబంధించిన కేసు నమోదయ్యాయి. ఈ విధంగా కల్తీ కల్లు తయారీకి వినియోగించే రసాయనాలు, మత్తు పదార్థాల అక్రమ సరఫరాలో కీలకంగా వ్యవహరిస్తూ ప్రజారోగ్యానికి, సమాజానికి హాని కలిగిస్తున్న నిందితుడిపై పీడీ యాక్ట్ అమలు చేయాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి ఆదేశించారు. ఈ మేరకు మల్కాజిగిరి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ప్రణవి, మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతరావు నిందితుడిపై నమోదైన కేసుల వివరాలు, సంబంధిత ఆధారాలతో కూడిన ప్రతిపాదనలను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరికి సమర్పించారు. ఈ ప్రతిపాదనలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఈ నెల 11వ తేదీన ప్రొసీడింగ్స్ నంబర్ జ/3/4824/2026 ద్వారా పీడీ యాక్ట్



అమలుకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నిందితుడు సిద్దగొని రంగయ్యపై పీడీ యాక్ట్ అమలు చేస్తూ, ప్రస్తుతం చర్లపల్లి కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న



అతనికి ఎక్సైజ్ అధికారులు జైలులోనే నిర్బంధ ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. నిందితుడు యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామానికి చెందినవాడు. తన స్వగృహం నుంచే క్లోరల్ హైడ్రేట్, ఆల్ప్రజోలం వంటి పదార్థాలను అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే రసాయనాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా, సరఫరా, వాటి ద్వారా ప్రజారోగ్యానికి కలిగే ముప్పును అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.

రూ.2.80 లక్షల క్లోరో హైడ్రేడ్ పట్టివేత

56 కేజీల క్లోరో హైడ్రేడ్ స్వాధీనం

కామారెడ్డి నుంచి హైదరాబాద్‌కు కారులో సిహెచ్ తరలింపు

జాతీయ రహదారి.. కంది వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ వాహనాన్ని సీజ్

ఇద్దరిపై కేసు నమోదు.. ఒకరి అరెస్ట్..

సిటీ క్రైమ్ నవంబర్ 21 (ప్రభాత కిరణమ్ న్యూస్): కల్తీ కల్లు తయారీకి ఆక్రమార్కులు పక్కదారుల్లో క్లోరో హైడ్రేడ్, ఆల్ప్రోజోలం రవాణ చేస్తూ కల్తీ కల్లు తయారీకి దోహదం చేస్తున్నారు. ఇలాంటి ఆక్రమార్కుల భరతం పట్టాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి ఇచ్చిన ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ టీమ్‌లు దాడులను ముమ్మరం చేశారు. ఈ దాడుల్లో భాగంగా శనివారం మెదక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ 56 కేజీల క్లోరో హైడ్రేడ్‌ను పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే కల్తీ కల్లు తయారీకి వినియోగించే 56 కేజీల క్లోరో హైడ్రేడ్ (సిహెచ్) ను మెదక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సీఐలు శ్రీనివాస్, బిజ్జానాయక్, ఎస్సై శంకర్‌లు సిబ్బంది కలిసి



పట్టుకున్నారు. కామారెడ్డి నుంచి హైదరాబాద్‌కు మారుతి కారులో అక్రమంగా సీహెచ్‌ను తరలిస్తు ఉండగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ పట్టుకున్నారు. ఈ కేసులో 28 కేజీల రెండు క్లోరో హైడ్రేడ్ బ్యాకులను ఎన్‌ఫోర్స్ మెంట్ టీమ్ స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ జాతీయ రహదారి 161,165 రహదారుల్లో వాహనాల తనిఖీలు ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ చేపట్టింది. కంది గ్రామం వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ కారును నిలిపి తనిఖీలు నిర్వహించగా కారులో సీహెచ్ లభ్యమయ్యిందని సీఐ తెలిపారు. కారులో ఉన్న ఉమా కాంత్ గౌడ్ (28)ని అదుపులోకి తీసుకొని విచారించారు. ఉమాకాంత్‌గౌడ్‌కు బావ అయిన తిప్పారం వెంకట్ గౌడ్ (40) కారులో సీహెచ్‌ను తీసుక వెళ్లి హైదరాబాద్‌లో ఇచ్చి రమ్మని ఇచ్చిన అదేశాల తీసుక వస్తున్నట్లు నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు వెంకట్‌గౌడ్‌పై కూడ కేసు నమోదు చేశారు. తిప్పారం వెంకట్ గౌడ్ సీహెచ్, ఆల్ప్రోజోలం వ్యాపారం చేస్తున్నట్లు విచారణలో వెల్లడయ్యింది. పట్టుకున్న క్లోరో హైడ్రేడ్ 56 కేజీల విలువ రూ.2.80 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. సీహెచ్‌తోపాటు మారుతి కారును కూడ సీజ్ చేసినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. సీహెచ్‌ను, కారును నిందితుడిని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ తెలిపారు. సీహెచ్‌ను పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి, జాయింట్ కమిషనర్ అంజన్‌రావు, మెదక్ డిప్యూటి కమిషనర్ ఏ.చెంద్రయ్య, అసిస్టెంట్ కమిషనర్ డి.గాయత్రి అభినందించారు.

చలికాలంలో రోజూ తగినంత నీళ్లను తాగాల్సిందే.. నీరు తగ్గితే ఈ సమస్యలు వస్తాయి..



శరీరంలో నీటి కొరత ఏర్పడకుండా చూడడమే కాదు, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడడలోనూ నీరు కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా శ్వాసనాళాల లోపలి పొరపై ఉండే శ్లేష్మం తగినంత తేమతో ఉండేలా సహాయపడుతుంది. ఈ శ్లేష్మం గాలితోపాటు లోపలికి వచ్చే ధూళి, అలర్జీ కారకాలు, ఇతర హానికర కణాలను అడ్డుకుంటుంది. చలికాలంలో దాహం తక్కువగా అనిపించడంతో చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. అయితే ఈ సమయంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వాతావరణ మార్పులు, వాయు కాలుష్యం వల్ల ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. అందువల్ల తగినంత నీరు తీసుకోవడం మరింత అవసరం.

శ్లేష్మంతో ఉపయోగమేమిటి..?

శ్వాసనాళాల్లో ఉండే శ్లేష్మం కేవలం దగ్గు, జలుబు సమయంలో ఏర్పడే పదార్థం మాత్రమే కాదు. ఇది శరీరానికి సహజ రక్షణ కవచంలా పనిచేస్తుంది. గాలితో లోపలికి వచ్చే ధూళి, సూక్ష్మజీవులు, కాలుష్య కణాలను పట్టుకుని ఉంచుతుంది. శ్వాసనాళాల్లో ఉండే వెంట్రుకల్లాంటి సన్నని నిర్మాణాలు ఈ శ్లేష్మాన్ని క్రమంగా గొంతు వైపు కదిలిస్తాయి. అక్కడి నుంచి అది మింగడం లేదా దగ్గడం ద్వారా బయటకు వెళ్తుంది. ఈ ప్రక్రియ సక్రమంగా జరగాలంటే శ్లేష్మం తగినంత పలుచగా, తేమతో ఉండాలి. శరీరంలో నీటి కొరత ఏర్పడితే అది చిక్కగా మారి బయటకు వెళ్లడం కష్టమవుతుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి మరింత అసౌకర్యం కలుగుతుంది.

దాహం వేయకపోయినా నీళ్లను తాగాల్సిందే..

చలికాలంలో దాహం వేయకపోయినా క్రమం తప్పకుండా నీరు తాగాలి. శ్వాస, మూత్ర విసర్జన, చెమట ద్వారా శరీరం నిరంతరం నీటిని కోల్పోతుంది. జ్వరం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, కొన్ని మందుల వల్ల నీటి అవసరం పెరుగుతుంది. నీటితోపాటు సూప్‌లు, పులుసులు, పుచ్చకాయ, నారింజ, దోసకాయ, టమాటా వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాలు కూడా ఉపయోగపడతాయి. అయితే ఎక్కువ నీరు తాగడం వల్ల కాలుష్య ప్రభావం తొలగిపోదు. ఊపిరితిత్తుల్లోకి చేరిన కాలుష్య కణాలను నీరు బయటకు పంపలేదు. అందువల్ల గాలి నాణ్యత సూచనలు పాటించడం, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం తగ్గించడం, పొగకు దూరంగా ఉండడం, ఇంటి గాలి నాణ్యతను మెరుగుపరచడం అవసరం.

రోజుకు ఎంత నీరు తాగాలి..

ఊపిరితిత్తుల ఆరోగ్యానికి రోజుకు ఎంత నీరు తాగాలనే ప్రత్యేక పరిమాణం లేదు. వయసు, శరీర బరువు, శారీరక శ్రమ, వాతావరణం, ఆరోగ్య పరిస్థితులను బట్టి నీటి అవసరం మారుతుంది. దాహం వేసే వరకు వేచి ఉండకుండా రోజంతా కొద్దికొద్దిగా నీరు తాగాలి. గుండె లేదా మూత్రపిండాల సమస్యలతో నీటిని పరిమితంగా తీసుకోవాల్సినవారు వైద్యుల సూచన పాటించాలి. నిరంతర దగ్గు, ఆయాసం, అధిక కఫం, పిల్లికూతలు వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. ఉబ్బసం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు సూచించిన మందులను కొనసాగించాలి. తగినంత నీరు తాగడంతోపాటు వ్యాయామం, టీకాలు, కాలుష్య నివారణ, పొగకు దూరంగా ఉండడం కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యానికి అవసరమని నిపుణులు చెబుతున్నారు.

న్యుమోనియా అంటే ఏమిటి..లక్షణాలు ఎలా ఉంటాయి.. తగ్గేందుకు ఏం చేయాలి..?



న్యుమోనియా అంటే కేవలం దగ్గు, జ్వరం మాత్రమే కాదు. ఇది ఊపిరితిత్తులకు సోకే ఇన్ఫెక్షన్. దీని వల్ల ఊపిరితిత్తులు సాధారణంగా పనిచేయవు. సరైన సమయంలో చికిత్స అందకపోతే ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా లక్షణాలు మొదలైన తొలి 24 గంటల్లోనే వ్యాధిని గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ ఇన్ఫెక్షన్ కారణంగా ఊపిరితిత్తుల్లో చీము, ద్రవం పేరుకుపోయి రక్తంలోకి తగినంత ఆక్సిజన్ చేరకుండా అడ్డుకుంటాయి. అందువల్ల న్యుమోనియా అనుమానం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.

న్యుమోనియా లక్షణాలు ఎలా ఉంటాయి..?

న్యుమోనియా వచ్చినప్పుడు వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతినొప్పి, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో గందరగోళం, మగత, పెదవులు లేదా గోళ్లు నీలం రంగులోకి మారడం కూడా ప్రమాద సంకేతాలు. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే వెంటనే వైద్య సహాయం పొందాలి. ప్రతి ఒక్కరిలో లక్షణాలు ఒకేలా ఉండవు. వృద్ధులకు న్యుమోనియా వచ్చినప్పటికీ కొన్నిసార్లు జ్వరం కనిపించదు. పిల్లల్లో పాలు లేదా ఆహారం సరిగ్గా తీసుకోకపోవడం, అసాధారణంగా చిరాకు పడడం, చురుకుదనం తగ్గడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వృద్ధుల్లో అకస్మాత్తుగా గందరగోళం, బలహీనత లేదా రోజువారీ పనులు చేసుకునే సామర్థ్యం తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

వైద్య పరీక్షలు చేయించాలి..

లక్షణాలు కనిపించిన తొలి 24 గంటల్లో వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల వ్యాధి తీవ్రతను అంచనా వేయవచ్చు. రోగిని ఆసుపత్రిలో చేర్చాలా లేదా ఇంటి వద్ద చికిత్స అందించవచ్చా అనే విషయాన్ని వైద్యులు నిర్ణయిస్తారు. ఇందుకోసం రక్తపోటు, రక్తంలో ఆక్సిజన్ స్థాయి, శ్వాస వేగం, గుండె కొట్టుకునే వేగం వంటి అంశాలను పరిశీలిస్తారు. అవసరాన్ని బట్టి శారీరక పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహిస్తారు. రోగి వయసు, ఇతర ఆరోగ్య సమస్యలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, స్పృహ స్థాయి, ఆక్సిజన్ స్థాయి ఆధారంగా ఆసుపత్రిలో చేర్చాలా వద్దా అనేది నిర్ణయిస్తారు. న్యుమోనియా బ్యాక్టీరియా, వైరస్ లేదా కొన్ని సందర్భాల్లో ఫంగస్ వల్ల వస్తుంది. బ్యాక్టీరియా వల్ల వచ్చిన న్యుమోనియాకు యాంటీబయాటిక్ మందులు ఉపయోగపడతాయి. వైరస్ వల్ల వచ్చిన న్యుమోనియాకు యాంటీబయాటిక్స్ పనిచేయవు. ఇతరులు వాడిన యాంటీబయాటిక్ మందులను సొంతంగా తీసుకోవడం వల్ల సరైన చికిత్స ఆలస్యం కావడమే కాకుండా మందులను తట్టుకునే బ్యాక్టీరియా పెరిగే ప్రమాదం ఉంటుంది.

మందులను వాడాలి..

వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడుతూ, నిర్ణయించిన సమయానికి తిరిగి పరీక్ష చేయించుకోవాలి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పెరగడం, గందరగోళం, జ్వరం లేదా ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. వృద్ధులు, ఇతర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలి. సరైన చికిత్స అందకపోతే న్యుమోనియా వల్ల శ్వాసకోశ వైఫల్యం వస్తుంది. ఇన్ఫెక్షన్ రక్తంలోకి వ్యాపించే ప్రమాదం కూడా ఉంటుంది. దగ్గు ఎక్కువగా ఉండి, జ్వరం లేకపోయినా తీవ్రమైన అలసట లేదా శ్వాస సమస్యలు ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. పిల్లలు, వృద్ధుల్లో లక్షణాలు సాధారణంగా కనిపించవు, కాబట్టి కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. శ్వాస సంబంధిత ఇబ్బందులు కనిపించినప్పుడు వైద్య సహాయం పొందడంలో ఆలస్యం చేయకపోవడమే న్యుమోనియా వల్ల వచ్చే తీవ్రమైన సమస్యలను నివారించడంలో కీలకమని నిపుణులు సూచిస్తున్నారు.

మీ రోజువారీ డైట్‌లో వెల్లిపాయలుంటే కలిగే 10 ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసా..?



ఒక రకం మ్యాజికల్ ఫుడ్ ఐటమ్..! ఒకే రకం ఆహార పదార్థంతో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు దక్కాలంటే మీ డెయిలీ డైట్‌లో వెల్లుల్లి ఉండాల్సిందే. దీనిలో యాంటీ బ్యాక్టీరియల్ యాంటీ సెప్టిక్ లక్షణాలు ఉండటంవల్ల గత కొన్ని శతాబ్దాలుగా వంటల్లో ఒక భాగమైపోయింది. దీనిలో అల్లిసిన్ అనే పదార్థంతోపాటు ఫాస్ఫరస్, జింక్, పొటాషియం, మెగ్నీషియం లాంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వెల్లుల్లిలో విటమిన్ సి, కె, ఫోలేట్, నియాసిన్, థయామిన్ కూడా ఎక్కువ మోతాదులో లభిస్తాయి. ఆరోగ్య ప్రయోజనాలేగాక సుగంధ పరిమళాలను వెదజల్లే ఈ వెల్లుల్లిని ప్రతి ఒక్కరూ తమ డెయిలీ డైట్‌లో భాగం చేసుకుంటే కింది 10 రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అవేంటో తెలుసుకుందాం...

1. గుండెకు మేలు చేస్తుంది

ఈ భూమ్మీద ఇతర వ్యాధులతో పోల్చుకుంటే గుండె నొప్పి, గుండెపోటుతోనే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయి. అధిక రక్తపోటు అనేది ఈ తరహా అనారోగ్యాలకు ప్రధాన కారణం. వెల్లుల్లిని డెయిలీ డైట్‌లో భాగం చేసుకోవడం ద్వారా రక్తపోటు స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు.

2. జీర్ణశక్తి మెరుగుపడుతుంది

పచ్చి వెల్లుల్లిని మీ డైలీ డైట్‌లో భాగం చేయడం ద్వారా జీర్ణ సంబంధ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. దీనికి వాపును తగ్గించే లక్షణం ఉన్నది. పేగుల ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. పచ్చి వెల్లుల్లిని డైట్‌లో భాగం చేసుకోవడంవల్ల పేగుల్లోని నులి పురుగులు తొలగించబడుతాయి. కడుపులోని ప్రమాదకరమైన బ్యాక్టీరియాను కూడా వెల్లుల్లి తొలగిస్తుంది. మొత్తానికి ఉదరం ఆరోగ్యానికి పచ్చి వెల్లుల్లి తోడ్పడుతుంది.

3. వ్యాధి నిరోధక శక్తి

వెల్లుల్లికి వ్యాధి నిరోధకతను పెంచే లక్షణం ఉన్నది. రోజూ పచ్చి వెల్లుల్లిని మీ డైట్‌లో భాగంగా తీసుకోవడం ద్వారా జలుబు, దగ్గు లాంటి సమస్యలు సాధ్యమైనంత త్వరగా తగ్గిపోతాయి. ప్రతి ఉదయం రెండు వెల్లుల్లి రెబ్బలను తింటే మంచి ఫలితాలు కనిపిస్తాయి. దీనిలోని వ్యాధినిరోధక లక్షణాల కారణంగా అంటువ్యాధుల లాంటివి ప్రబలినప్పుడు వెల్లుల్లి రెబ్బలను ఒక దారానికి గుచ్చి పిల్లలు, పసికందుల మెడలో వేస్తారు. పిల్లలు ఆ వాసన పీల్చడం ద్వారా వ్యాధికారక వైరస్, బ్యాక్టీరియా నశిస్తుంది.

4. చెడు కొవ్వు నిర్మూలన

వెల్లుల్లి డైలీ డైట్‌లో భాగంగా ఉండటంవల్ల శరీరంలో చెడు కొలెస్టరాల్ తగ్గుతుంది. వెలుల్లికి శరీరంలోని కొవ్వుల స్థాయిలను, చెడు కొలెస్టరాల్ స్థాయిలను తగ్గించే శక్తి ఉన్నదని పలు పరిశోధనల్లో, అధ్యయనాల్లో తేలింది. కాబట్టి ఏదేమైనా వెల్లుల్లి వినియోగానికి, శరీరంలో కొవ్వుల స్థాయికి మధ్య సహ సంబంధం ఏమిటో తెలుసుకునేందుకు మరిన్ని పరిశోధనలు జరుగాల్సిన అవసరం ఉన్నది.

5. సూక్ష్మజీవ నాశనిగా..

వెల్లుల్లిలోని సూక్ష్మజీవనాశక లక్షణాలు, ముఖ్యంగా అల్లిసిన్ అనే రసాయనం కారణంగా దానికి వైరస్‌లు, బ్యాక్టీరియాలతోపాటు శిలీంధ్రాల (ఫంగస్‌ల)పై కూడా పోరాడే శక్తి ఉన్నట్లు ఇటీవల జరిగిన పరిశోధనల్లో వెల్లడైంది. వెల్లుల్లిలోని వివిధ రసాయనాలకు ఆరోగ్యకరమైన కణాల మీద దాడిచేసే ప్రమాదకరమైన బ్యాక్టీరియాలను నిర్మూలించే సత్తా ఉన్నదని పరిశోధకులు గుర్తించారు.

6. నొప్పులు, వాపుల నివారణి

వెల్లుల్లి మంచి నొప్పి నివారణిగానే కాకుండా, వాపు నివారణిగా కూడా పనిచేస్తుంది. నొప్పిగా ఉన్న కీళ్లపైన, కండరాలపైన వెల్లుల్లి నూనెతో మర్దన చేస్తే కాసేపట్లో ఉపశమనం లభిస్తుంది. కీళ్లవాతం, నరాల సంబంధ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నవాళ్లకు ఆ సమస్య నుంచి బయటపడేసే దివ్యమైన ఔషధంగా వెల్లుల్లి పనిచేస్తుంది.

7. చర్మ ఆరోగ్యం

వెల్లుల్లిలోని యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలవల్ల చర్మంపై మొటిమలు, కురుపులు లాంటి వాటిని పోగొట్టే శక్తి దానికి ఉంది. ముఖంపై బ్యాక్టీరియాను నశింపజేయడం ద్వారా మొటిమలు మటుమాయం అవుతాయి. మొటిమలపై పచ్చి వెల్లుల్లి రసాన్ని రుద్దడం ద్వారా మొటిమలు తగ్గిపోతాయని ఇటీవల జరిగిన కొన్ని పరిశోధనల్లో తేలింది. అయితే, చర్మ వ్యాధులకు చికిత్స పొందుతున్నవారు వెల్లుల్లి రసం పూసుకోవడంవల్ల చర్మం పాలిపోతుంది. అందువల్ల అలాంటివారు తమ డెర్మటాలజిస్ట్ సలహా మేరకు మాత్రమే ఇలాంటి చిట్కాను అమలు చేయాలి.

8. క్యాన్సర్ నిరోధకం

వెల్లుల్లిలో క్యాన్సర్‌ను నిరోధించే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. తరచూ వెల్లుల్లిని ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా క్యాన్సర్ కణాలను విస్తరింపజేసే పదార్థాలను నశింపజేస్తుంది. ఇప్పటికే జరిగిన పరిశోధనల ద్వారా వెల్లుల్లిలో యాంటీ క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయని తేలింది. కానీ వెల్లుల్లి యాంటీ క్యాన్సర్ యాక్టివిటీకి సంబంధించి మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉన్నది.

9. యాంటీ ఆక్సిడెంట్స్

వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ విస్తారంగా ఉన్నాయి. అందుకే ఇది ఆక్సిడేటివ్ ట్రెస్‌ను తగ్గిస్తుంది. దైహిక బాధను నివారిస్తుంది. ఫ్రీ రాడికల్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతుంది. వెల్లుల్లిలో 20కి పైగా పాలిఫెలోనిక్ కాంపొనెంట్స్ ఉన్నాయి. అందుకే ఇది ఫ్లావొనాయిడ్స్, పాలీఫెనాల్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్స్‌లను అధికంగా కలిగిన ఆహార పదార్థాల్లో ఒకటిగా ఉంది. యాంటీ ఆక్సిడెంట్స్ క్యాన్సర్, మధుమేహం, అల్జీమర్స్, హృదయ వ్యాధులు లాంటివి వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

10. రక్తం గడ్డకట్టకుండా రక్షణ

వెల్లుల్లికి రక్తంలో ప్లేట్‌లెట్స్ స్టిక్‌నెస్‌ను తగ్గించి రక్తాన్ని గడ్డకట్టకుండా చేసే సామర్థ్యం ఉంది. హృదయం మంచి రక్తాన్ని దేహ భాగాలకు తీసుకెళ్లే ధమనులు పెలుసుబారకుండా వెల్లుల్లి అడ్డుకుంటుంది. రక్తనాళాలు గట్టిగా, ఇరుకుగా మారేందుకు కారణమయ్యే ప్లాక్ (ఒక రకం పాచి) ను వెల్లుల్లి నిర్మూలిస్తుంది. అందుకే ఒకే ఫుడ్ ఐటమ్‌తో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు పొందాలంటే మీ డైలీ డైట్‌లో వెల్లుల్లిని భాగంగా చేసుకోండి.

ఇడ్లీలను ప్రోటీన్లు ఉండేలా ఆరోగ్యకరంగా ఇలా తయారు చేసుకోండి..

ఎంతో రుచిగా ఉంటాయి..



ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచిలేని వంటకాలే తినాలని, ఇష్టమైన పదార్థాలకు దూరంగా ఉండాలని చాలామంది భావిస్తుంటారు. కానీ సంప్రదాయ వంటకాలకు చిన్న మార్పులు చేస్తే రుచితోపాటు పోషకాలు కూడా పొందవచ్చు. ఇందుకు మంచి ఉదాహరణ అధిక ప్రోటీన్లు ఉండే మినీ ఇడ్లీలు. ఈ అల్పాహారంలో 23 గ్రాముల ప్రోటీన్ ఉండడంతోపాటు 300 కేలరీల కంటే తక్కువ శక్తి లభిస్తుంది.

కావల్సిన పదార్థాలు..

ఈ ఇడ్లీల తయారీకి 100 గ్రాముల మొలకెత్తిన పెసలు, 100 గ్రాముల తక్కువ కొవ్వు ఉండే పనీర్, 30 గ్రాముల ఓట్స్, 50 గ్రాముల తక్కువ కొవ్వు పెరుగు, ఒక టీ స్పూన్ జీలకర్ర, తగినంత ఉప్పు, అర టీ స్పూన్ ఈనో, అవసరమైనంత నీరు తీసుకోవాలి. పోపు కోసం అర టీ స్పూన్ ఆలివ్ నూనె, అర టీ స్పూన్ ఆవాలు, అర టీ స్పూన్ మినప్పప్పు, ఒకటి లేదా రెండు ఎండు మిరపకాయలు, ఆరు నుంచి ఎనిమిది కరివేపాకులు, కావాలనుకుంటే పచ్చిమిర్చి, కొద్దిగా ఉప్పు సిద్ధం చేసుకోవాలి.

ఎలా తయారు చేయాలి..?

ముందుగా మొలకెత్తిన పెసలు, పనీర్ ముక్కలు, జీలకర్ర, ఉప్పు, కొద్దిగా నీరు మిక్సీలో వేసి మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. ఆ తర్వాత ఓట్స్, పెరుగు వేసి మరోసారి మిక్సీ పట్టాలి. ఈ పిండిని 10 నుంచి 15 నిమిషాల పాటు పక్కన ఉంచాలి. ఇడ్లీలను ఆవిరిపై ఉడికించే ముందు ఈనో వేసి మెల్లగా కలపాలి. ఇడ్లీ ప్లేట్లకు కొద్దిగా నూనె రాసి పిండిని చిన్న చిన్న గుంతల్లో పోసి 10 నుంచి 12 నిమిషాల పాటు ఆవిరిపై ఉడికించాలి.

మరోవైపు బాణలిలో ఆలివ్ నూనె వేడి చేసి ఆవాలు, మినప్పప్పు, ఎండు మిరపకాయలు, కరివేపాకు వేసి వేయించాలి. ఉడికిన ఇడ్లీలను ప్లేట్ల నుంచి తీసి ఈ పోపులో వేసి సుమారు రెండు నిమిషాల పాటు కలపాలి. చివరగా కొద్దిగా పొడి మసాలా చల్లుకోవాలి. కొబ్బరి ముక్కలు, ఉప్పు, కరివేపాకు, నీరు కలిపి మిక్సీలో మెత్తగా రుబ్బితే కొబ్బరి చట్నీ సిద్ధమవుతుంది. వేడివేడి మినీ ఇడ్లీలను ఈ చట్నీతో కలిపి వడ్డించుకోవచ్చు. సాధారణ ఇడ్లీలకు భిన్నంగా మొలకెత్తిన పెసలు, పనీర్, ఓట్స్ కలిపి తయారుచేసే ఈ అల్పాహారం ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని కోరుకునేవారికి మంచి ప్రత్యామ్నాయంగా ఉంటుంది

షుగర్ కంట్రోల్‌లో ఉండాలంటే మీ ఆహారంలో ఇవి భాగం కావాల్సిందే..!



వయసుతో నిమిత్తం లేకుండా ఇప్పుడు అన్ని వయసుల వారికి మధుమేహం వస్తున్నది. ఈ దీర్ఘకాలిక వ్యాధి ఇంతలా పెరిగిపోవడానికి కారణం.. సమయపాలన లేని ఆహారపు అలవాట్లు ఒత్తిళ్లతో కూడిన జీవన విధానమేనని వైద్యులు చెబుతున్నారు. అయితే ఒక్కసారి మనం షుగర్ బారిన పడ్డామంటే.. దానికితగ్గ మెడిసిన్లు వాడటం ఎంత ముఖ్యమో తగిన ఆహార నియమాలు పాటించడం కూడా అంతే ముఖ్యం. లేదంటే ఒంట్లో చక్కెర స్థాయిలు పెరిగి మరిన్ని ఇబ్బందుల్లో పడటం ఖాయం. కాబట్టి మధుమేహులు తప్పకుండా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..?

ఆకు కూరలు

షుగర్ పేషెంట్లకు అన్ని రకాల ఆకు కూరలు మంచివే. అయితే అన్నిటికంటే పాలకూర ఇంకా మంచిది. ఎందుకంటే దీనిలో కావాల్సినంత ఫైబర్ ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారం వెంటనే జీర్ణం కాకుండా చూస్తుంది. దీనివల్ల ఆహారంలోని చక్కెరలు ఒకేసారి రక్తంలో కలువకుండా ఉంటాయి. షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉండదు.

కాయగూరలు

ఇక కాయగూరల విషయానికొస్తే మధుమేహం ఉన్నవారు టమాట, వంకాయ, బీరకాయ, గోకరకాయ, చిక్కుడుకాయ, బెండకాయ, క్యాబేజి, కాలీఫ్లవర్, బ్రకోలి, దోసకాయ, మునగకాయ, సొరకాయ లాంటివి ఎక్కువగా తీసుకోవాలి. అయితే వీటన్నిటికంటే టమాటాలు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువ. పైగా జ విటమిన్ ఉంటుంది. సాధారణంగా డయాబెటిస్ ఉన్నవారికి కంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి టమాటాల్లో ఉండే విటమిన్ ూా కంటి చూపును మెరుగుపరుస్తుంది.

బ్రకోలి

డయాబెటిస్ ఉన్నవారికి బ్రకోలీ కూడా మంచి ఆహారం. దీనిలో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉంటాయి. ఫైబర్‌తోపాటు విటమిన్ ూా, జ, ఖ ఉంటాయి. దాంతో ఇది మన రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. బ్రకోలీలో గుండె సమస్యలు రాకుండా చేసే యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇది శరీరంలో వేడిని కూడా తగ్గిస్తుంది.

పప్పు దినుసులు

షుగర్ పేషెంట్ల ఆహారంలో పప్పు దినుసులు ఎక్కువగా ఉండేలా చూడాలి. పప్పు దినుసుల నుంచి లభించే ప్రొటీన్‌లు మాంసాహారంలో లభించే ప్రొటీన్‌ల కంటే మేలైనవి. ఇవి ప్రొటీన్లతోపాటు ఫైబర్స్‌ను కూడా అధికంగా కలిగి ఉంటాయి. ఈ రెండు పదార్థాలు రక్తంలోని చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంచుతాయి.

చేపలు

మధుమేహం ఉన్నవారు చేపలు తింటే చాలా మంచిది. హెర్రింగ్, సార్డైన్, సాల్మన్, అల్బకోర్, ట్యూనా, మాకేరాల్ వంటి చేపల్లో ఒమేగా-3 ఫాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండె, రక్తనాళాల ఆరోగ్యాన్ని పెంచుతాయి. అందుకే షుగర్ పేషెంట్లు వారంలో ఒక్క రోజైనా చేపలను తింటే మంచిది. అయితే వేపుళ్ల రూపంలో కాకుండా, ఉడికించి తినడం ఉత్తమం.

ఓట్స్, బెర్రీస్

ఇవి శరీరంలోని చెడు కొవ్వులను తగ్గించి, రక్తంలోని చక్కెర స్థాయిలను సాధారణ స్థితిలో ఉంచే ఆరోగ్యవంతమైన ఫైబర్‌ను కలిగి ఉంటుంది. ప్లెయిన్ ఓట్స్ తక్కువ చక్కెరలను కలిగి ఉండి, నెమ్మదిగా జీర్ణమవుతాయి. బెర్రీస్ తక్కువగా కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి. దాంతో రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంటాయి.

లావుపొట్టను ఇట్టే తగ్గించే ఈ డ్రింక్ గురించి మీకు తెలుసా..?



చాలామంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. కొందరికి ఊబకాయం లేకపోయినా కేవలం లావుపొట్టతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లావుపొట్ట కారణంగా కుదురుగా కూర్చోవాలన్నా, వంగాలన్నా కష్టంగా ఉంటుంది. ఇలాంటి వారు పొట్ట తగ్గించుకోవడానికి నానా తిప్పలు పడుతుంటారు. రకరకాల పద్ధతులను పాటిస్తుంటారు. అయినా ఫలితం లేక విసిగిపోతారు. కానీ ఈ డ్రింక్‌ను రోజుకు రెండుసార్లు తాగితే మీ పొట్ట ఇట్టే కరిగిపోతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ డ్రింక్ ఏమిటి..? దాన్ని ఎలా తయారు చేసుకోవాలి..? తదితర వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం..

తయారీ ఇలా..

ఒక స్పూన్ అల్లం పేస్టు, రెండు అంగుళాల దాల్చిన చెక్క, ఒక నిమ్మకాయ, అర స్పూన్ మిరియాలతో ఈ స్పెషల్ డ్రింక్‌ను తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా పొయ్యి మీద ఒక గిన్నె పెట్టుకోవాలి. అందులో రెండు గ్లాసులు నీళ్లు పోయాలి. తర్వాత అందులో అల్లం పేస్టు, దాల్చిన చెక్క, స్పూన్ మిరియాలు కచ్చాపచ్చాగా దంచుకుని కలుపుకోవాలి. తర్వాత నిమ్మకాయలో సగాన్ని నాలుగు ముక్కలుగా కోసి అందులో వేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఓ పది నిమిషాలపాటు మరిగించుకోవాలి. ఆ తర్వాత ఈ నీటిని వడకట్టి ఒక పరిశుభ్రమైన పాత్రలోకి తీసుకోవాలి. అంతే మీ పొట్టను తగ్గించే స్పెషల్ డ్రింక్ రెడీ అయినట్టే. ఈ స్పెషల్ డ్రింక్‌ను ఉదయాన్నే ఒకసారి, సాయంత్రం ఒకసారి వరుసగా కొన్ని రోజులపాటు గోరువెచ్చగా తాగాలి. ఇలా చేస్తే 15 రోజుల్లోనే చక్కటి ఫలితం కనిపిస్తుంది. ఒంట్లోని అదనపు కొవ్వు కరిగి బరువు తగ్గుతారు. బానపొట్ట నాజూగ్గా మారుతుంది. ఇంకెందుకు ఆలస్యం ట్రై చేయండి మరీ..

దేశ +ణూ వృద్ధి రేటు అంచనాపై SBI సంచలన రిపోర్ట్..! 2026లో ఎలా ఉంటుందో చెప్పేసింది..!



ప్రభుత్వం కొత్త బేస్ ఇయర్‌ను (2022-23) ఆమోదిస్తే,ీ26లో భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత 7.4 శాతం అంచనాలను మించవచ్చు. ూదీ× ప్రకారం, కొత్త బేస్ ఇయర్‌తో ఇది 7.5 శాతం పైన ఉండవచ్చు. సేవా రంగం ప్రధాన చోదక శక్తిగా నిలుస్తుంది. ప్రభుత్వం కొత్త +ణూ బేస్ సంవత్సరాన్ని ఆమోదించినప్పుడు, 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత అధికారిక అంచనాల కంటే ఎక్కువగా ఉండవచ్చు. ప్రస్తుతం జాతీయ గణాంక కార్యాలయం అంచనా 26కి వాస్తవ +ణూ వృద్ధి 7.4 శాతంగా ఉంది. ఇదిీ25లో 6.5 శాతంగా ఉంది. అంచనాలు స్థూల విలువ ఆధారిత వృద్ధిని 7.3 శాతంగా అంచనా వేస్తుండగా, నామమాత్రపు +ణూ వృద్ధిని 8 శాతంగా అంచనా వేస్తున్నాయి. బేస్ ఇయర్‌ను 2022-23కి మార్చిన తర్వాత వృద్ధి వేగం వేగవంతం కావచ్చని ూదీ× అంచనా వేసింది. 26లో +ణూ వృద్ధి 7.5 శాతానికి దగ్గరగా ఉండవచ్చని, కొత్త బేస్ ఇయర్ ప్రవేశపెట్టిన తర్వాత మరింత పెరిగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. మరిన్ని డేటా, మార్పులను కలిగి ఉన్న రెండవ ముందస్తు అంచనాను ఫిబ్రవరి 27, 2026న విడుదల చేయనున్నట్లు బ్యాంక్ పేర్కొంది. బేస్ ఇయర్‌లో మార్పు కారణంగా వచ్చిన మార్పులను ఈ అంచనాలు ప్రతిబింబిస్తాయని భావిస్తున్నారు. గత ధోరణులను ప్రస్తావిస్తూ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ూూూ) +ణూ వృద్ధి అంచనాల మధ్య వ్యత్యాసం ఎల్లప్పుడూ 20-30 బేసిస్ పాయింట్ల ఇరుకైన పరిధిలో ఉందని నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రకారం.. ూూూ ప్రస్తుత వృద్ధి అంచనా 26కి 7.4 శాతం సహేతుకంగా కనిపిస్తుందని, చాలా అంచనాలకు అనుగుణంగా ఉందని పేర్కొంది. ఆదాయ స్థాయిలలో మెరుగుదలలను కూడా నివేదిక హైలైట్ చేసింది, తలసరి జాతీయ ఆదాయం 26లో సంవత్సరానికి రూ.16,025 పెరిగి రూ.247,487కి చేరుకుంటుందని అంచనా వేయబడింది, ఇది వృద్ధి అంచనా వేగాన్ని ప్రతిబింబిస్తుంది. రంగాల వారీగా అంచనాలు వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలలో మందగమనాన్ని సూచిస్తున్నాయి, గత సంవత్సరం 4.6 శాతంతో పోలిస్తే,26లో వృద్ధి 3.1 శాతంగా అంచనా వేయబడింది. సేవల రంగం మొత్తం వృద్ధిని నడిపిస్తుందని అంచనా వేయబడింది, 26లో వృద్ధి 9.1 శాతంగా అంచనా వేయబడింది, ఇది గత సంవత్సరం 7.2 శాతం కంటే గణనీయంగా ఎక్కువ.

75 శాతం సంపద సమాజానికే..! కొడుకు మరణంతో వేదాంత గ్రూప్ అధినేత సంచలన నిర్ణయం!



వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ అగర్వాల్ 49 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు. స్కీయింగ్ ప్రమాదం తర్వాత కోలుకుంటుండగా గుండెపోటు రావడంతో ఆయన మరణించారు. అనిల్ అగర్వాల్ ఈ విషాద వార్తను పంచుకుంటూ, తన 75 శాతం సంపదను సమాజ సేవకు అంకితం చేస్తానని ప్రకటించారు. వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ కన్నుమూసిన విషయం తెలిసిందే. అనిల్ అగర్వాల్ స్వయంగా తన కొడుకు మరణ వార్తను పంచుకున్నారు. ఒక పోస్ట్‌లో నా ప్రియమైన కుమారుడు అగ్నివేష్ చాలా త్వరగా మమ్మల్ని విడిచిపెట్టాడు. అతనికి కేవలం 49 సంవత్సరాలే, ఆరోగ్యంగా, జీవితం, కలలతో నిండి ఉంది. యునైటెడ్ స్టేట్స్‌లో స్కీయింగ్ ప్రమాదం తర్వాత న్యూయార్క్‌లోని మౌంట్ సినాయ్ ఆసుపత్రిలో కోలుకుంటూ ఉండగా గుండెపోటు రావడంతో అగ్నివేష్ మరణించినట్లు ఆయన తెలిపారు.

75 శాతం సంపాదన సమాజానికి..

ఏ బిడ్డ ఆకలితో నిద్రపోకూడదని, ఏ బిడ్డ విద్యకు దూరం కాకూడదని, ప్రతి స్త్రీ తన కాళ్లపై నిలబడాలని, దేశంలోని ప్రతి యువతకు అర్థవంతమైన పని ఉండాలని మేం కలలు కన్నాం. మనం సంపాదించే ప్రతిదానిలో 75 శాతం కంటే ఎక్కువ సమాజానికి ఇస్తామని నేను హామీ ఇచ్చాను. ఈ రోజు నేను ఆ వాగ్దానాన్ని పునరుద్ఘాటిస్తున్నాను అని అనిల్ అగర్వాల్ అన్నారు. అనిల్ అగర్వాల్‌కు అగ్నివేశ్‌తో పాటు కుమార్తె ప్రియ ఉన్నారు. ఆమె వేదాంతా లిమిటెడ్ బోర్డు మెంబర్. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. వేదాంతా అనుబంధ సంస్థ తల్వండి సోబో పవర్ లిమిటెడ్‌కు అగ్నివేశ్ ఛైర్మన్. అనిల్ అగర్వాల్ నికర సంపద 330 కోట్ల డాలర్లు.

2026-27 బడ్జెట్‌కు డేట్ ఫిక్స్! ఈ సారి బడ్జెట్‌తో చరిత్ర సృష్టించనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



2026-27 కేంద్ర బడ్జెట్ తేదీలు ఖరారయ్యాయి. ఫిబ్రవరి 1న లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి బడ్జెట్‌ను సమర్పిస్తారు. జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంటు సమావేశాలు మొదలవుతాయి. ఈ బడ్జెట్‌లో బీమా రంగం గురించి కీలక అంశాలు ఉండొచ్చు. 2026ఉ27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి డేట్ ఫిక్స్ అయింది. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. జనవరి 29న ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. జనవరి 28న సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర అగ్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి ప్రసంగానికి హాజరు కానున్నారు. ఆదివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది రెండోసారి మాత్రమే. గతంలో ఫిబ్రవరి 28, 1999న అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా 1999ఉ2000 సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్..! ఆ 25 రైళ్లలో IRCTC ఇ-ప్యాంట్రీ సేవలు ప్రారంభం



భారతీయ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ 25 లాంగ్ డిస్టెన్స్ రైళ్లలో ఇ-ప్యాంట్రీ సేవను ప్రారంభించింది. ప్రయాణికులు తమకు నచ్చిన భోజనాన్ని ముందస్తుగా బుక్ చేసుకోవడానికి, ఎంపిక చేసిన స్టేషన్లలో వాటిని డెలివరీ పొందడానికి ఈ వ్యవస్థ వీలు కల్పిస్తుంది. ఇది సుదీర్ఘ ప్రయాణంలో ఎక్కువ సౌలభ్యాన్ని, సరసమైన ధరలో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుంది. 25 లాంగ్ డిస్టెన్స్ మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ఇ-ప్యాంట్రీ సేవను ప్రారంభించింది. ఈ 25 రైళ్లలో ఎక్కువ భాగం తూర్పు మధ్య రైల్వే పరిధిలో నడుస్తున్నాయి. ఐఆర్‌సిటిసి న్యూఢిల్లీ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పిఆర్ఓ) వికె భట్టి ప్రకారం.. కొత్తగా ప్రవేశపెట్టిన వ్యవస్థ ప్రయాణికులు తమకు నచ్చిన భోజనాన్ని ముందస్తుగా బుక్ చేసుకోవడానికి, మార్గమధ్యలో ఎంపిక చేసిన స్టేషన్లలో వాటిని డెలివరీ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఇది సుదీర్ఘ ప్రయాణంలో ఎక్కువ సౌలభ్యాన్ని అందిస్తుంది. ముఖ్యంగా అత్యంత సరసమైన ధరకు ప్రామాణిక ఆన్‌బోర్డ్ క్యాటరింగ్ కంటే తమకు నచ్చిన భోజనాన్ని ప్రయాణికులు పొందే విధంగా ఈ చొరవ తీసుకున్నారు. ఈ-ప్యాంట్రీ మోడల్ కింద ప్రయాణీకులు ఆథరైజ్డ్ సెల్లర్ ద్వారా అందుబాటులో ఉన్న విస్తృత శ్రేణి ఆహార ఎంపికల నుండి ఎంచుకోవచ్చు. నియమించబడిన స్టేషన్లలో డెలివరీని ఎంచుకోవచ్చు. తాజా భోజనాన్ని సకాలంలో అందిస్తుంది. ఈ సౌకర్యం ప్రయాణీకుల ఆహార ప్రాధాన్యతలపై మెరుగైన నియంత్రణను ఇవ్వడం ద్వారా వారికి సంతృప్తిని పెంచుతుందని భట్టి చెప్పారు. జయనగర్-న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్ (12561/12562), దానాపూర్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (12791/12792), బరౌని-అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్ (19483/19484), జయనగర్-లోక్మాన్ తిలక్ ముంబై ఎక్స్‌ప్రెస్ (11061/11062) లలో ప్రయాణించే వారికి ఈ సౌకర్యం ఎక్కువగా ఉపయోగపడనుందని భట్టి అన్నారు. ఈ విధానానికి వచ్చే స్పందనతో రాబోయే రోజుల్లో ఈ-ప్యాంట్రీ సేవను మరిన్ని రైళ్లకు విస్తరించే అవకాశం ఉందని, డిజిటల్ పద్ధతుల ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేయవచ్చని, ప్రయాణ సమయంలో నగదు లావాదేవీల అవసరాన్ని తొలగిస్తామని, ఈ-ప్యాంట్రీ సేవను బుక్ చేసుకునే ప్రయాణీకులందరికీ భోజన ధృవీకరణ కోడ్ (వీఒజ)

వందే భారత్ స్లీపర్ రైళ్లల్లో కొత్త రూల్స్.. రైల్వేశాఖ బిగ్ డెసిషన్.. కొత్తగా మరో కోటా



వందే భారత్ స్లీపర్ రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్. రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఈ రైళ్లల్లో ప్రత్యేక కోటాను అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. అలాగే అమృత్ భారత్ సెకండ్ వెర్షర్ రైళ్లల్లో కూడా ఈ సదుపాయం కల్పించనుంది. దేశంలోని రైల్వే ప్రయాణికులకు రైల్వేశాఖ భారీ గుడ్‌న్యూస్ తెలిపింది. వందే భారత్ స్లీపర్‌తో పాటు అమృత్ భారత్-×× రైళ్లల్లో నియమాలను మార్చింది. టికెట్ల కేటాయింపుల్లో పలు మార్పులకు రైల్వే బోర్డు శ్రీకారం చుట్టింది. ఈ రైళ్లల్లో ఇక నుంచి ఎమర్జెన్సీ కోటాను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దీంతో అత్యవసర పరిస్థితుల్లో జర్నీ చేసేవారికి ఎమర్జెన్సీ కోటా కింద టికెట్లు లభించనున్నాయి. ప్రత్యేక సమయాల్లో రైల్వే ప్రయాణికులు సీటు, బెర్త్ పొందటం సులభవుతుంది. ఈ మేరకు రైల్వేశాఖ బుధవారం ఉత్పత్తులు జారీ చేసింది. ఈ వివరాలేంటో ఒకసారి చూద్దాం.

అత్యవసర కోటా వివరాలు

అత్యవసర ప్రయాణం చేసేవారి కోసం రైల్వేశాఖ ఎమర్జెన్సీ కోటా ప్రవేశపెట్టింది

ఏడు కంటే ఎక్కువ స్లీపర్ క్లాస్ కోచ్‌లు ఉన్న అమృత్ భారత్ - II రైళ్లల్లో 24 బెర్త్‌ల అత్యవసర కోటా ఉంటుంది

ఇక వందే భారత్ స్లీపర్ రైళ్లల్లో ఫస్ట్ క్లాస్ ఏసీ కోచ్‌ల్లో వీక్ డేస్‌లో 4 బెర్త్‌లు, వీకెండ్‌లో 6 బెర్త్‌లు అత్యవసర కోటాకు కేటాయించారు

ఇక వందే భారత్ స్లీపర్ ట్రైన్లల్లో సెకండ్ ఏసీలో వీక్ డేస్‌లో 20 బెర్త్‌లు, వీకెండ్స్‌లో 30 బెర్త్‌లు ఎమర్జెన్సీ కోటాలో ఉంటాయి

ఇక వందే భారత్ స్లీపర్ రైళ్లల్లో థర్డ్ క్లాస్ ఏసీ కోచుల్లో వీక్ డేస్‌లో 24 బెర్త్‌లు, వీకెండ్‌లో 42 బెర్త్‌లు అత్యవసర కోటాలో కేటాయిస్తారు

అత్యవసర కోటా వల్ల ఉపయోగాలు

ముందస్తు రిజర్వేషన్ లేదా నో బుకింగ్ తేదీలలో ఏది ముందు వస్తే దాని నుంచి అత్యవసర కోటా అమలు చేస్తారు

అత్యవసరంగా ఏదైనా ప్రాంతానికి వెళ్లాలనునేవారికి ఇది ఉపయోగపడుతుంది

పరిస్థితులకు అనుగుణంగా ఈ కోటాను సర్దుబాటు చేస్తామని రైల్వేశాఖ స్పష్టం చేసింది

జోన్లు, సీట్ల లభ్యతను పరిశీలించిన అనంతరం ఈ కోటా బెర్త్‌లను సర్దుబాటు చేయనున్నారు

ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లోని హౌరా నుంచి అస్సాంలోని గౌహతి వరకు వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌ను రైల్వేశాఖ నడుపుతోందిజ. త్వరలో మరిన్ని స్లీపర్ రైళ్లు రానున్నాయి. ప్రస్తుతం 230 స్లీపర్ రైళ్లు తయారీ దశలో ఉన్నాయి. ఈ ఏడాదిలో దేశవ్యాప్తంగా మరిన్ని ప్రాంతాలకు రైళ్లను విస్తరించున్నారు

ఇక దేశవ్యాప్తంగా 12 అమృత్ భారత్ సెకండ్ వెర్షన్ రైళ్లు నడుస్తున్నాయి

ఇక నుంచి ఏయే కోటాలు ఉంటాయంటే..

ఇప్పటివరకు వికలాంగులు, గర్భిణీ స్త్రీలు, సీనియర్ సిటిజన్లు, డ్యూటీ పాస్ ఉన్నవారికి ప్రత్యేక కోటా కింద సీట్లు కేటాయిస్తున్నారు.

అమల్లోకి కొత్త ఆధార్ కార్డు రూల్స్.. పూర్తిగా నిబంధనలు మార్చిన కేంద్రం.. కీలక మార్పులు ఇవే..



ఆధార్ కార్డు వినియోగదారులు అలర్ట్. ఈ నెల నుంచే ఆధార్ కార్డ్ కొత్త నియమాలు అమల్లోకి వచ్చాయి. ఆధార్ వివరాల అప్డేట్ మరింత ఈజీ అవ్వడంతో పాటు బయోమెట్రిక్ వివరాల్లో యూఐడీఏఐ పలు మార్పులు చేసింది. వీటి గురించి ప్రతీఒక్కరూ తెలుసుకోండి. ఆధార్ కార్డ్ అనేది రోజువారీ జీవితంలో ప్రభుత్వ సేవలతో పాటు ఇతర సేవలకు అతి ముఖ్యమైన ధృవీకరణ పత్రంగా మారిపోయింది. బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం దగ్గర నుంచి సిమ్ కార్డ్ పొందడం, ప్రభుత్వ పథకాలు లేదా సబ్సిడీలు పొందటం.. ఇలా ఆధార్ అనేది ప్రతిచోటా అవసరమవుతుంది. దీంతో ఆధార్ నియమాల్లో జరిగే మార్పులు కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేస్తాయి. సురక్షితంగా, డిజిటల్‌గా ఆధార్ వినియోగించుకునేందుకు ఫిబ్రవరి 2026లో UIDAI అనేక మార్పులు చేసింది. ఆధార్‌ను క్రమం తప్పకుండా ఉపయోగించేవారు తప్పనిసరిగా ఈ మార్పుల గురించి తెలుసుకోవాల్సిన అవసరముంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.

బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరి

ఆధార్ వినియోగదారులు తప్పనిసరిగా బయోమెట్రిక్ వివరాలను అప్డేట్ చేసుకోవాలి. గత 10 సంవత్సరాలలో వేలిముద్రలు, ఐరిస్ స్కాన్‌ను అప్‌డేట్ చేసుకోని వ్యక్తులు త్వరగా పూర్తి చేయాలని ×ణూ× స్పష్టం చేసింది. కొన్నిసార్లు ప్రింగర్ ప్రింట్ ద్వారా ఆధార్ వెరిఫికేషన్ సమయంలో పాత బయోమెట్రిక్ డేటా సరిగ్గా మ్యాచ్ అవ్వడం లేదు. దీంతో బ్యాంకింగ్, సిమ్, ఇతర ప్రభుత్వ ప్రయోజనాల కోసం ఆధార్‌ను ఉపయోగించేటప్పుడు వెరిఫికేషన్ ఫెయిల్యూర్ అవుతుంది. ఇక 15 సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ చేయించడం తప్పనిసరి. చిన్న వయస్సులో తీసుకున్న బయోమెట్రిక్ వివరాలు ఇప్పుడు పనిచేయవు. దీంతో ఇప్పుడు మళ్లీ కొత్తగా ఇవ్వాల్సి ఉంటుంది.

ఫేస్ రికగ్నిషన్ అప్డేట్

ఇక ఆధార్ ఈకేవైసీ ప్రక్రియ కూడా యూఐడీఏఐ అప్‌గ్రేడ్ చేసింది. గతంలో వేలిముద్రలు, ఐరిస్ ఆధారంగా వెరిఫికేషన్ చేసేవారు. కానీ వృద్ధులు, కార్మికుల్లో చేతివేళ్లు అరిగిపోయిన వారికి బయోమెట్రిక్ ధృవీకరణ సమయంలో సమస్యలు ఎదురవుతున్నాయి. దీనిని పరిష్కరించడానికి UIDAI ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని విస్తరిస్తోంది. దీంతో గుర్తింపును నిర్ధారించడానికి మీ ముఖాన్ని అదనపు ఆప్షన్‌గా ఉపయోగించవచ్చు. ఈకైవేసీ మరింత వేగంగా పూర్తి అవ్వడంతో పాటు కేవలం వేలిముద్రలపై మాత్రమే ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

మొబైల్, అడ్రస్ అప్డేట్ ఈజీ

ఇక కేంద్ర ప్రభుత్వం కొత్త ఆధార్ యాప్ ఇటీవల తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా మొబైల్ నెంబర్, అడ్రస్ సులువుగా అప్డేట్ చేసుకోవచ్చు. మీరు ఎక్కడినుంచైనా ఆధార్ నెంబర్ అప్డేట్ చేసుకోవచ్చు. గతంలో ఆధార్ సెంటర్ లేదా యూఐడీఏఐ పోర్టల్‌లోకి వెళ్లి వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి వచ్చేంది. కానీ ఇప్పటినుంచి కేవలం ఈ ఆధార్ యాప్ ఉపయోగించి మీ మొబైల్

గ్యాస్ ఎక్కువ రోజులు రావాలా.. అయితే ఈ సింపుల్ టిప్స్ పాటించండి! డబ్బు ఆదా చేసుకోండి!



గ్యాస్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, వంటగదిలో కొన్ని తెలివైన చిట్కాలతో గ్యాస్ ఆదా చేసుకోవచ్చు. సరైన పాత్రల వాడకం, మూతలతో వండటం, ప్రెజర్ కుక్కర్ ఉపయోగించడం, లీకేజీలను తనిఖీ చేయడం వంటివి గ్యాస్ వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. గ్యాస్ ఎక్కువ రోజులు రావడానికి ఈ చిట్కాలు చాలా ముఖ్యం. గ్యాస్ సిలిండర్ల ధర పెరుగుతున్నందున వాటిని తెలివిగా ఉపయోగించడం చాలా ముఖ్యం. వంటగదిలో కొన్ని చిన్న మార్పులు చేయడం వల్ల గ్యాస్ ఆదా అవుతుంది. వంట కూడా ఫాస్ట్‌గా చేయొచ్చు. మీ డబ్బు సైతం ఆదా అవుతుంది. మరి గ్యాస్ ఎక్కువ రోజులు రావాలంటే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.. మూతలను సరిగ్గా వాడండి.. ఎల్లప్పుడూ మూత పెట్టి ఉడికించాలి. ఇది ఆవిరి, వేడిని బంధిస్తుంది, ఆహారం వేగంగా ఉడకడానికి వీలు కల్పిస్తుంది. గ్యాస్ వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. మీరు బియ్యం, కూరగాయలు లేదా పప్పులు వండుతున్న సమయంలో ఈ చిన్న టిప్ పెద్ద తేడాను కలిగిస్తుంది. సరైన పాత్ర పరిమాణాన్ని ఎంచుకోండి.. తక్కువ మొత్తంలో ఆహారం వండే సమయంలో పెద్ద పెద్ద పాత్రలు వాడొద్దు. చిన్న పాత్రలు త్వరగా వేడెక్కుతాయి. వంట త్వరగా అవుతుంది. అలాగే గ్యాస్ కూడా ఆదా అవుతుంది. కేజీ వంటకు సరిపడా పాత్రనే ఎంచుకోండి. కేజీ బియ్యానికి మూడు కేజీలు సరిపోయే పాత్ర వాడితే గ్యాస్ ఎక్కువగా ఖర్చు అవుతుంది. ప్రెజర్ కుక్కర్లను వాడండి.. ప్రెజర్ కుక్కర్లు గ్యాస్ ఆదా చేయడానికి గొప్ప సాధనం. పప్పులు, బియ్యం, కూరగాయలు లేదా సూప్‌లను వండడానికి వాటిని ఉపయోగించండి. మీరు సరైన నీటి నిష్పత్తిని ఉపయోగిస్తున్నారని, గరిష్ట సామర్థ్యం కోసం మూత సరిగ్గా కప్పండి. కేజీలు, బలహీనమైన మంటల కోసం క్రమం తప్పకుండా తనిఖీ చేయండి.. బలహీనమైన మంట లేదా గుర్తించబడని గ్యాస్ లీక్ వేగంగా గ్యాస్ క్షీణతకు దారితీస్తుంది. కాలానుగుణంగా సిలిండర్ జాయింట్, నాజిల్‌ను తనిఖీ చేయండి. మంట తక్కువగా లేదా అస్థిరంగా అనిపిస్తే, వెంటనే దాన్ని తనిఖీ చేయండి. ముందుగానే కావలసిన పదార్థాలను సిద్ధం చేసుకోండి.. గ్యాస్ ఆన్ చేసే ముందు తరిగిన కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు సిద్ధంగా ఉంచుకోవడం వల్ల మీ బర్నర్ ఆన్ అయ్యే సమయం తగ్గుతుంది. ఇది వంటను వేగవంతం చేయడమే కాకుండా అనవసరమైన గ్యాస్ వృధాను నివారిస్తుంది. పాత్రకు మంట సరిగ్గా తగిలేలా చూసుకోండి.. వంట చేసే సమయంలో మంట పాత్రకు తగులుతుందా? ఎంత ఎత్తులో ఉందో చూసుకోండి. ఎక్కువ ఎత్తులో ఉంటే మంట సరిగ్గా తగలక, వంట ఆలస్యం అవ్వడంతో పాటు గ్యాస్ కూడా త్వరగా అయిపోతుంది.

పెద్ది స్టెప్‌తో మరోసారి వైరల్.. కెవిన్ క్రేజ్ మామూలుగా లేదుగా!

ఒకప్పుడు సినీ తారల వెంట కనిపించే బాడీగార్డులు కేవలం భద్రతా సిబ్బందిగానే గుర్తింపు పొందేవారు. కానీ సోషల్ మీడియా యుగంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు స్టార్ హీరోలతో పాటు వారి బాడీగార్డులు కూడా ప్రత్యేక గుర్తింపు, అభిమాన వర్గాన్ని సంపాదించుకుంటున్నారు. తాజాగా మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ పర్సనల్ బాడీగార్డ్ కెవిన్ కుంట పేరు మరోసారి సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి రావడం ఈ మార్పుకు నిదర్శనంగా నిలిచింది. రామ్ చరణ్ హీరోగా నటించిన బ్లాక్‌బస్టర్ సినిమా పెద్దిలో ప్రేక్షకులను ఆకట్టుకున్న బ్యాట్ సిగ్నేచర్ మూమెంట్‌ను కెవిన్ రీక్రియేట్ చేసిన వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు, మెగా అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. చరణ్ బాడీగార్డ్ మాత్రమే కాదు, సోషల్ మీడియా స్టార్ అంటూ పలువురు కామెంట్లు చేస్తున్నారు. వాస్తవానికి కెవిన్ వైరల్ అవడం ఇదేమీ మొదటిసారి కాదు. రామ్ చరణ్‌తో పలు ఈవెంట్లు, ఎయిర్‌పోర్ట్ దర్శనాలు, అభిమానుల మధ్య జరిగిన సందర్భాల్లో ఆయన ప్రొఫెషనల్ ప్రవర్తన, ఫిట్‌నెస్, స్టార్‌తో ఉన్న అనుబంధం కారణంగా ఇప్పటికే మంచి గుర్తింపు దక్కింది. సోషల్ మీడియాలో కెవిన్‌కు స్పెషల్ ఫ్యాన్ పేజీలు కూడా ఉండటం విశేషం. ఇప్పుడు పెద్దిలోని సిగ్నేచర్ స్టెప్‌ను తనదైన శైలిలో చేసి మరోసారి వార్తల్లో నిలిచారు. ముఖ్యంగా ఏఆర్ రెహమాన్ అందించిన చికిరి చికిరి సాంగ్ ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలవగా, ఆ పాటకు సంబంధించిన డ్యాన్స్ మూమెంట్లు, రీల్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూనే ఉండగా, కెవిన్ తాజా వీడియో కూడా ఆ జోరును మరింత పెంచిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సెలబ్రిటీ బాడీగార్డులు స్టార్‌డమ్ పొందడం కొత్త విషయం కాకపోయినా, గత కొన్నేళ్లుగా ఇది మరింత స్పష్టంగా కనిపిస్తోంది. బాలీవుడ్‌లో సల్మాన్ ఖాన్ బాడీగార్డ్ షేరా ఇప్పటికే సెలబ్రిటీ హోదా సంపాదించుకున్నారు. ఆయనకు స్పెషల్ ఫ్యాన్స్, సోషల్ మీడియా ఫాలోయింగ్ మాత్రమే కాదు, స్పెషల్ బ్రాండ్ వాల్యూ కూడా ఏర్పడింది. అదే తరహాలో సౌత్ సినీ ఇండస్ట్రీలో పరిశ్రమలో కెవిన్ వంటి వ్యక్తులు ఇప్పుడు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. హీరోలతో రెగ్యులర్ గా కనిపించడం, వారి జీవితాల్లో కీలక పాత్ర పోషించడం, సోషల్ మీడియాలో వారి ఫొటోలు, వీడియోలు వైరల్ కావడం వంటి అంశాలు ఈ గుర్తింపుకు కారణమవుతున్నాయి. ఒకప్పుడు కెమెరా ఫ్రేమ్‌లో కనిపించకుండా ఉండే వ్యక్తులు, ఇప్పుడు నెటిజన్ల చర్చల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటుండటం ఆసక్తికర పరిణామంగా మారింది. సోషల్ మీడియా ప్రభావంతో సెలబ్రిటీల చుట్టూ ఉన్న ప్రతి వ్యక్తి కూడా ప్రజల దృష్టిలోకి వస్తున్న ఈ కాలంలో, కెవిన్ తాజా వైరల్ వీడియో మరో ఉదాహరణగా నిలిచింది. పెద్ది సినిమా సృష్టించిన కల్చరల్ ఎఫెక్ట్ ఒకవైపు కొనసాగుతుండగా, మరోవైపు ఆ సినిమా ద్వారా పరోక్షంగా కెవిన్ వంటి వ్యక్తుల క్రేజ్ కూడా పెరుగుతోంది. స్టార్ హీరోలకే పరిమితమైన అభిమాన ప్రపంచం ఇప్పుడు వారి సన్నిహిత సిబ్బంది వరకు విస్తరించిందని చెప్పడానికి ఈ సంఘటన చక్కని ఉదాహరణగా నిలుస్తోంది.

సమంత, సాయి పల్లవి కలిస్తే..

ఒక్క రిప్లై తోనే ఫుల్ హైప్!



స్టార్ హీరోయిన్లు సమంత, సాయి పల్లవి కలిసి ఒక సినిమాలో నటిస్తే ఎలా ఉంటుంది? ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇదే విషయం హాట్ టాపిక్ గా మారింది. దీనికి కారణం మా ఇంటి బంగారం సినిమా ప్రమోషన్స్ సందర్భంగా జరిగిన ఓ ఇంట్రెస్టింగ్ ఇన్సిడెంట్. సామ్ లీడ్ రోల్ లో నటించి నిర్మించిన మా ఇంటి బంగారం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మూవీ టీమ్ ప్రమోషన్స్ ను ఇప్పటికే స్టార్ట్ చేసింది. అయితే ప్రమోషన్స్ లో భాగంగా సమంత రీసెంట్ గా ఓ వీడియోను షేర్ చేశారు. అందులో సినిమా కథ గురించి మాట్లాడుతూ.. అసలు మా ఇంటి బంగారం స్టోరీ మొదట సాయి పల్లవిని దృష్టిలో పెట్టుకుని రాశారని చెప్పారు. దర్శకురాలు నందినీ రెడ్డి కూడా ముందుగా సాయి పల్లవితో ఆ ప్రాజెక్ట్ చేయాలని భావించారట. కానీ ఆ సమయంలో సాయి పల్లవి వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో రిజెక్ట్ చేశారని సమంత తెలిపారు. ఆ తర్వాత కథలో కొన్ని మార్పులు చేసి తనకు తగ్గట్టు రూపొందించారని చెప్పారు. "ఈ సినిమాను నేను సెలెక్ట్ చేసుకోలేదు.. సినిమానే నన్ను ఎంపిక చేసుకుంది' అంటూ సామ్ చేసిన కామెంట్స్ ఫ్యాన్స్ ను ఆకట్టుకున్నాయి. అదే వీడియోను చూసిన సాయి పల్లవి వెంటనే రెస్పాండ్ అయ్యారు. సమంత ఇన్ స్టా స్టోరీని షేర్ చేస్తూ.. 'ఈ సినిమా సమంత చేయాల్సినదే. ఆమెకే బాగా సరిపోతుంది. సమంతకు, నందినీ రెడ్డికి నా విషెస్" అంటూ రాసుకొచ్చారు. అయితే ఆమె పోస్ట్ చివర్లో 'అవును.. త్వరలో' అంటూ ఇచ్చిన చిన్న మెసేజ్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ ఒక్క మాటతో కొత్త చర్చ మొదలైంది. సమంత, సాయి పల్లవి కలిసి ఏదైనా కొత్త సినిమా చేయబోతున్నారా? లేక మరో ప్రాజెక్ట్ గురించి ఇద్దరూ ఇప్పటికే మాట్లాడుకున్నారా? అనే ప్రశ్నలు అభిమానుల్లో మొదలయ్యాయి. దీనిపై ఇద్దరూ ఎలాంటి క్లారిటీ ఇవ్వకపోయినా సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. నిజానికి సమంత, సాయి పల్లవి ఇద్దరూ యాక్టింగ్ కు స్కోప్ ఉన్న పాత్రలను ఎంచుకుంటారు. కమర్షియల్ సినిమాలతో పాటు కథకు ఇంపార్టెన్స్ ఉన్న చిత్రాల్లో కూడా తమదైన ముద్ర వేశారు. అందుకే వీరిద్దరూ కలిసి నటిస్తే బ్లాక్ బస్టర్ హిట్ మూవీ పక్కా అంటున్నారు సినీ ప్రియులు. మరోవైపు సమంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ కూడా ఉమెన్ ఓరియెంటెడ్ స్టోరీలపై ఎక్కువ ఫోకస్ పెడుతోంది. దీంతో ఫ్యూచర్ లో సాయి పల్లవితో కలిసి ఏదైనా సినిమా చేసే అవకాశం ఉందా అనే చర్చ కూడా సాగుతోంది. ప్రస్తుతం అయితే దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ ఏదీ లేదు. కానీ సాయి పల్లవి చేసిన చిన్న కామెంట్ మాత్రం పెద్ద చర్చకు కారణమైంది. ఫుల్ హైప్ కూడా క్రియేట్ చేసింది. ఒకవేళ ఫ్యూచర్లో సమంత, సాయి పల్లవి కలిసి స్క్రీన్ పై కనిపిస్తే.. అది స్పెషల్ కాంబినేషన్ అవుతుందనడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు.

6 కోట్లతో తెరకెక్కి 1000కోట్లు.. హారర్

సినిమాపై ఆర్జీవీ ప్రశంస.. నెటిజనుల కౌంటర్లు!



సంచలనాల దర్శకుడు రామ్ గోపాల్ వర్మ నిరంతరం చిత్ర పరిశ్రమలోని తాజా పరిణామాలపై స్పందిస్తూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఆయన అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టిస్తున్న ఇండిపెండెంట్ హారర్ చిత్రం -అబ్సెషన్- పై ప్రశంసల వర్షం కురిపించారు. దర్శకుడు కర్రీ బార్కర్, నటి ఇండే నవరెట్ కాంబినేషన్‌లో వచ్చిన ఈ లో-బడ్జెట్ చిత్రం సాధించిన అసాధారణ విజయాన్ని వర్మ విశ్లేషించారు. ఎలాంటి భారీ స్టార్ కాస్టింగ్, అంచనాలు లేకుండా కేవలం బలమైన కంటెంట్‌తో ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తోందని.. నేటి తరం మేకర్స్‌కు ఇది ఒక పాఠమని ఆర్జీవీ కొనియాడారు. అయితే ఎప్పుడూ ఇతరుల సినిమాలపై సమీక్షలు ఇచ్చే ఆర్జీవీ ట్వీట్‌పై నెటిజన్లు తమదైన శైలిలో పంచ్‌లతో విరుచుకుపడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు రామ్ గోపాల్ వర్మను టార్గెట్ చేస్తూ రకరకాల కామెంట్లు పెడుతున్నారు. --ఇతరుల సినిమాలను మెచ్చుకోవడం పక్కన పెట్టి మీరు ఎప్పుడు మళ్లీ శివ, సత్య, రక్తచరిత్ర లాంటి మంచి సినిమాలు తీస్తారో చెప్పండి సార్! అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఒకప్పుడు హారర్ చిత్రాలకు (దెయ్యం, రాత్ వంటి చిత్రాలతో) ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన ఆర్జీవీ ప్రస్తుతం కేవలం వివాదాస్పద చిత్రాలకే పరిమితం కావడంపై ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. హాలీవుడ్ చిన్న చిత్రాల సక్సెస్ ఫార్ములాను విశ్లేషించే బదులు టాలీవుడ్‌లో మళ్లీ తన పాత మ్యాజిక్‌ను రీక్రియేట్ చేయాలని పలువురు నెటిజన్లు ఆయనకు ఉచిత సలహాలు పడేస్తున్నారు. గ్లోబల్ హారర్ సెన్సేషన్ -అబ్సెషన్- భారతీయ బాక్సాఫీస్ వద్ద కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ల్యాండ్ అయింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం... ఈ హాలీవుడ్ ఇండిపెండెంట్ చిత్రం భారతదేశంలో మొదటి రోజు సుమారు రూ. 80 లక్షల నుండి రూ. 1 కోటి వరకు వసూళ్లను సాధించింది. ఒక చిన్న సినిమా... ఎలాంటి భారీ ప్రమోషన్లు లేని విదేశీ చిత్రానికి మన దేశంలో ఈ స్థాయి ఓపెనింగ్స్ రావడం విశేషమనే చెప్పాలి. ముఖ్యంగా హారర్ జానర్ చిత్రాలకు భారతదేశంలో ఉండే మల్టీప్లెక్స్ ఆడియన్స్ మద్దతు ఈ చిత్రానికి తొలిరోజే ప్లస్ పాయింట్‌గా మారింది. ఇక దేశంలోని మెట్రో నగరాలైన ముంబై, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్‌లలోని మల్టీప్లెక్స్‌ల్లో -అబ్సెషన్- చిత్రానికి క్రేజ్ చాలా అద్భుతంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో -అంతర్జాతీయ వేదికలపై ఈ చిత్రానికి వచ్చిన పాజిటివ్ టాక్ -రేటింగ్స్ చూసి మల్టీప్లెక్స్ ప్రేక్షకులు థియేటర్ల వైపు పరుగులు తీస్తున్నారు. ముఖ్యంగా యువత- హారర్ చిత్రాల ప్రేమికులు మల్టీప్లెక్సుల్లో సాయంత్రం, రాత్రి షోలకు భారీగా తరలిపస్తుండటంతో వీకెండ్‌లో బుకింగ్స్ ఊపందుకున్నాయి. మల్టీప్లెక్స్ వర్గాల సమాచారం ప్రకారం.. మునుముందు ఈ చిత్రానికి మౌత్ టాక్ ద్వారా థియేటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

వెకేషన్ లో సెల్ఫ్ లవ్ గ్లామర్ టచ్ తో ప్రణీత!

సినిమాల నుండి లేదా ఇతర పనుల నుండి కాస్త విరామం దొరికితే చాలు వెకేషన్ అంటూ విదేశాలకు వెళ్లిపోయి అక్కడ చిల్ అవుతూ ఉంటారు. అంతేకాదు తమ ఫ్యామిలీతో వాల్యూ టైం స్పెండ్ చేస్తూ స్వాంతన పొందుతూ ఉంటారు. ఈ క్రమంలోనే ఒక బ్యూటీ సెల్ఫ్ లవ్ పొందడమే కాకుండా తన ఫ్యామిలీతో వాల్యుబుల్ టైం స్పెండ్ చేస్తూ ఆ ఫోటోలను క్యాప్చర్ చేసి సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఆమె ఎవరో కాదు ఏం పిల్లో ఏం పిల్లడో చిత్రంలో తనీష్ సరసన హీరోయిన్గా నటించి తన అందాలతో.. అమాయకత్వంతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ప్రణీత సుభాష్. పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. అడపాదడపా సినిమాలు చేసి ఈ మధ్య ఇండస్ట్రీకి దూరమైంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం నిత్యం యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల రెడ్ కార్పెట్ పై తన గ్లామర్ టచ్ తో హొయలు పోయి.. ప్రపంచ ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకున్న ఈ చిన్నది తాజాగా వెకేషన్ లో భాగంగా సెల్ఫ్ లవ్ పొందుతూనే తన ఫ్యామిలీతో కలిసి సమయాన్ని కేటాయించడానికి విదేశాలకు వెళ్ళింది. ఈ నేపథ్యంలోనే అక్కడ తన ఫ్యామిలీతో గడిపిన ఆనందపు క్షణాలను అభిమానులతో పంచుకుంది. తాజాగా ప్రణీత సుభాష్ షేర్ చేసిన ఈ ఫోటో గ్యాలరీ విషయానికి వస్తే..ఇంటర్ కాంటినెంటల్ మాల్దీవ్స్ లో మామూనగాన్ రిసార్ట్ కి ఫ్యామిలీతో కలిసి వెళ్ళింది. అక్కడ బీచ్ సైడ్ అందాలు చూస్తూ అక్కడే కట్టిన నెట్ ఊయలపై పడుకొని అలల అందాలను ఆస్వాదిస్తూ మరొకవైపు తన దుస్తులతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో ఈమె తేలికైన వైట్ కో ఆర్డ్ సెట్ ను ధరించి చాలా సింపుల్ గా కనిపించింది. వైట్ స్కూప్ నెక్ ట్యాంక్ టాప్, దీనికి కాంబినేషన్లో డ్రాస్టింగ్ నడుము పట్టి కలిగిన వైట్ కలర్ ఫాంట్ ధరించి సింపుల్గా కనిపించింది. మొత్తానికి అయితే ప్రణీత సుభాష్ షేర్ చేసిన ఈ ఫోటో గ్యాలరీ అభిమానులను విపరీతంగా అలరిస్తోంది. 2010లో పూరీ జగన్నాథ్ తెలుగులో తీసిన పోకిరి సినిమా కన్నడ రీమేక్ పోర్కి సినిమాతో కన్నడలో అరంగేట్రం చేసిన ఈమె.. తెలుగులో ఏం పిల్లో ఏం పిల్లడో సినిమాతో అడుగు పెట్టింది. తర్వాత సిద్ధార్థ సరసన తెలుగులో నటించిన బావ సినిమా ఈమెకు మంచి పేరు తీసుకొచ్చింది. ఇక తర్వాత తమిళ్లో కూడా సినిమాలు చేసిన ఈమె.. అత్తారింటికి దారేదితో మంచి నటిగా పేరు దక్కించుకుంది. పాండవులు పాండవులు తుమ్మెద సినిమా కూడా ఈమెకు మంచి పేరు అందించింది.



This newspaper is Owned and Published by KANTIPUDI RAVENDRA from **H. NO. 319, 2ND FLOOR, BHAGATHSINGH NAGAR, PHASE 1, SARDAR PATEL NAGAR, NEAR SRADHA SCHOOL, VENKATESWARA SWAMY TEMPLE kPHB, KUKATPALLY, MEDCHAL MALKAJGIRI, TELANGANA- 500072.** Edtor: KANTIPUDI RAVENDRA, Printed by BANDLA SAIBABU from PLOT NO. A-221, ROAD NO.14, INDUSTRIAL PARK, NACHARAM, HYDERABAD, MEDCHAL MALKAJGIRI, TELANGANA- 500076. PRGI REGD NO.: TGTEL26/A4986. Phone: 9392666319. Email ID: prabhathakiranam@gmail.comCorporate Office: HIG 79, VNR RESIDANCY, VENKATARAMANA COLONY, KUKATPALLY, HYDERABAD, 500085